తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
28 ఫిబ్రవరి 2026
పేజీలు : 12
Follow :

# గౌరవాన్ని పెంపొందించుకునేలా పాలన ఉండాలి


## సర్పంచులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27(జనంసాక్షి):
పంచాయతీ పరిధిలోని గ్రామాల అభ్యున్నతి, సమస్యల పరిష్కారం, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన వంటి ప్రధాన నిర్ణయాలలో సర్పంచ్‌లే సుప్రీంగా వ్యవహరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్‌లు ముందుండి నాయకత్వం వహించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధితో పాటు గ్రామ ప్రతిష్టను పెంచే విధంగా పనిచేయాలని,ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా తమ వ్యక్తిగత గౌరవాన్ని కూడా పెంపొందించుకోవాలని నూతన సర్పంచ్‌లకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. అచ్చంపేట డివిజన్ పరిధిలోని 137 గ్రామాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన 3వ విడత శిక్షణా తరగతులను శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశస్థాయిలో ప్రధానమంత్రి, రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి, జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ లకు ఏలాంటి బాధ్యతలు ఉంటాయో, ఆ విధమైన బాధ్యతగా వ్యవహరించేలా గ్రామస్థాయిలో సర్పంచులను నేరుగా ప్రజలే ఎన్నుకునే విధంగా రాజ్యాంగం ఈ అవకాశాలను కల్పించిందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు సర్పంచులు ఎలాంటి రాజకీయ పార్టీలకు తావు ఇవ్వకుండా తమ పరిపాలనను ప్రతి పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడేలా ఉండాలని, నేడు సర్పంచుల స్థాయిలో వచ్చే గౌరవం మర్యాదలతో రానున్న వ్యక్తిగత రాజకీయం అభ్యున్నతికి దోహదపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళా సర్పంచుల స్థానాల్లో కుటుంబ సభ్యుల జోక్యం కల్పించకుండా మహిళా సర్పంచులు తమ నాయకత్వ పటిమలను పెంపొందించు కోవాలన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మిగతా12లో

# రాష్ట్రంలో పాలన గాలికి..

## మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



నంగునూరు ఫిబ్రవరి 27 (జనం సాక్షి) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను గాలికి వదిలేసిందని, రైతులకు కెసిఆర్ ప్రభుత్వం ప్రారంభించిన పెట్టుబడి సాయం రైతుబంధు రాక, ఎరువు బస్తాలు , యూరియా సకాలంలో అందక రైతులు నానా అవస్థలు పడతా ఉన్నారని , పెద్దమ్మతల్లి దయతో, అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో మళ్ళీ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మంచి రోజులు వస్తాయని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. శుక్రవారం రోజు మండల పరిధిలోని మైసంపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న పెద్దమ్మతల్లి తృతీయ వార్షికోత్సవంలో, అభయాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మైసంపల్లి గ్రామం అంటే తనకు ఎంతో ఇష్టమని గ్రామాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేయడం జరిగిందని పెద్దమ్మ తల్లి గుడికి 10 లక్షలు రూపాయలు ఇవ్వడం జరిగింది, లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ కు 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది . నూతన గ్రామపంచాయతీ భవన నిర్మించుకోవడం జరిగింది. గ్రామంలో 100% సిసి రోడ్లు కంప్లీట్ చేయడం జరిగిందని పేదలకు, 32 డబుల్ బెడ్రూం ఇల్లు కట్టి ఇవ్వడం జరిగిందని కాళేశ్వరం జలాలతో గ్రామంలో మంచి పంటలు పండుతున్నాయని భవిష్యత్తులో సమగ్ర గ్రామ అభివృద్ధికి శక్తివంచను లేకుండా కృషి చేస్తానన్నారు. అనంతరం వెంకటాపూర్ గ్రామంలో జరుగుతున్న అభయాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక మిగతా8లో

# విశ్వకర్మల ద్వారానే దేశ ఆర్థిక అభివృద్ధి సాధ్యం

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు



మెదక్, ఫిబ్రవరి 27(జనం సాక్షి): విశ్వకర్మల ద్వారా దేశ ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అంతరించిపోతున్న కళావృత్తులు, కళలను , చేతివృత్తులను ప్రోత్సహించి విశ్వకర్మల ఆర్థిక అభివృద్ధికి చేదోడు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. విశ్వకర్మల పథకం ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారులతో మాట్లాడారు. వారికి త్వరలోనే టూల్ కిట్స్ అందిస్తామన్నారు. విశ్వకర్మల ద్వారానే దేశ ఆర్థిక అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. విశ్వకర్మల ఆర్థిక అభివృద్ధి ఈ పథకం ద్వారా సాధ్యమన్నారు. జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, ఎంఎస్ఎం ఈ అసిస్టెంట్ డైరెక్టర్ గుల్షన్ సింగ్, లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ, విశ్వకర్మ పథకం లబ్ధిదారులు, పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలి

## కలెక్టర్ ప్రతిమా సింగ్

జనం సాక్షిఫిబ్రవరి27 నర్సాపూర్ ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో జరుగున్న పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని,విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా,అత్యవసర మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ ఆర్ఐ ప్రభాకర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు




## - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి ప్రతినిధి,ఫిబ్రవరి 27 (జనం సాక్షి)
వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, టూ బిహెచ్కే గృహాలు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, గ్రామీణ త్రాగునీటి సరఫరాపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆయా శాఖల అధికారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించి మండల వారీగా సమీక్షించారు. జిల్లాలో వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి గ్రామంలో ముందస్తు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఏ మండలంలోనూ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదన్నారు. బోర్వెల్స్ ఫ్లషింగ్, మోటార్ల రిపేర్, పైపుల లీకేజీ రిపేర్లు తదితర పనులకు గ్రామపంచాయతీ నిధులువినియోగించాలని సూచించారు. మిగతా9లో



## 20వ వార్డులో ముమ్మరంగా పారిశుధ్య పనులు : కౌన్సిలర్ ఫర్విన్

ఐజ జనం సాక్షి: అయిజ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. కౌన్సిలర్ ఫర్వీన్ తబుసం భర్త మహబూబ్ పాష ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీల్లో పేరుకుపోయిన మురుగు, చెత్త చెదారం తొలగింపు,నిల్వ ఉన్న మురికి మట్టి కుప్పలు బయటకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వార్డులో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలు తెలుకొని పరిష్కరించేందు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రధానంగా పారిశుధ్యం, నీటి ఎద్దడి లేకుండా, విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.

## తెలంగాణ భవనంలో కేటీఆర్‌ని కలిసిన మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్

**4వార్డు కౌన్సిలర్ జ్యోతి దేవరాజ్**




అలంపూర్ ఫిబ్రవరి 27 (జనం సాక్షి)

అలంపూర్ నియోజకవర్గంలో తెలంగాణ భవన్‌లో అయిజ మున్సిపాలిటీ చెందిన 4వ వార్డు కౌన్సిలర్ శుక్రవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసినలిజ్యోతమ్మ దేవరాజు కలిశారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాం రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, చైర్మన్ జవీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక కళాజాత ప్రదర్శన

వీపనగండ్ల ఫిబ్రవరి 27 (జనం సాక్షి)

వీపనగండ్ల మండల కేంద్రంలోని తూముకుంట గ్రామంలో పరిశుభ్రత, గంజాయి వలన కలిగే నష్టాల గురించి అవగాహన కార్యక్రమాన్ని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత ప్రదర్శన నిర్వహించారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం వలన దోమలు చేరకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అదేవిధంగా మాదకద్రవ్యాలైన గంజాయి పొగాకు లాంటి వాటికి బానిస అయితే జీవితం నాశనం అయిపోతుందని అందుకే వీటికి దూరంగా ఉండాలని కళాజాత బృందం అవగాహన కార్యక్రమాన్ని పాటల రూపంలో ఆటల రూపంలో ప్రదర్శించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జట్టు నాయకుడు ఎన్.సువర్ణ,కళాకారులు జి శివలింగం ఎస్. శ్రీనివాసులు,ఎస్.నరసింహ డి.కృష్ణయ్య ఎం.రాధా, శ్రీదేవి గ్రామ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.



# మహిళ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

**ఊరుకొండ పేట సర్పంచ్ అబ్దుల్ రషీద్**

ఊర్కొండ, ఫిబ్రవరి 27 (జనం సాక్షి)
మహిళా సంఘం క్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఉరుకొండ పేట సర్పంచ్ అబ్దుల్ రషీద్ అన్నారు.మండలంలోని ఊర్కొండపేట గ్రామంలో శుక్రవారం మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యులు తమ సమావేశాలను నిర్వహించుటకు , తమ కార్యకలాపాలను సొంత భవనంలో నిర్వపిాంచుకోవడం వల్ల ఆర్థిక, సామాజిక సాధికారత మరింత మెరుగుపడుతుందనీ,గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉంది, ఈ భవనం వారికి ఎంతో ఉపయో గకరం గా ఉంటుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే నియోజకవర్గ శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి సహకారంతో ఊర్కొండపేట గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని, ప్రజలందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీను ,పంచాయతీ రాజ్ ఏఈ మహేందర్, పంచాయతీ కార్యదర్శి ఇబ్రాహీం, వార్డు సభ్యులు రామాంజనేయులు, సహదేవ్, గ్రామ నాయకులు అజహర్, జహీర్, చంద్రయ్య, హరీష్, లైన్మెన్ వల్య నాయక్, సంజన్న, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం చేసిన కౌన్సిలర్లు

అలంపూర్ ఫిబ్రవరి 27(జనం సాక్షి)
జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో ఐజ పట్టణంలో ఏఐసీసీ సెక్రటరీ ఛత్తీస్గఢ్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ా ాా సంపత్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం 09 వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు సరస్వతి రామాంజనేయులు నూతన ఇందిరమ్మ గృహాన్ని 3,10,15,16,20వ వార్డు కౌన్సిలర్లు సంతోషమ్మ మైనర్ బాబు,ు రాధ,సులోచనమ్మ,ఎస్ మద్దిలేటి, ఫర్విన్ మహబూబ్ భాష ల తో కలిసి 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శైలజ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దేవేందర్, 4 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జ్యోతి,8వ వార్డు ఇంచార్జ రఘు గౌడ్,11 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ సునీత,14 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మేస్త్రీ శ్రీను,17 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాల గాయత్రి,18 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శైలజ, కాంగ్రెస్ పార్టీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ సూర్య చంద్ర,పార్టీ సీనియర్ నాయకులు ఠాగూర్ క్రిష్ణ,బోయ లక్ష్మన్న, దైవం దిన్నె క్రిష్ణ, భీమయ్య ఆచారి,బస్వరాజ్, సాంబ శివుడు, మల్లికార్జున గౌడ్,శివరాజ్, గునాలు నరసింహులు, మాల మల్లికార్జున, తెలుగు గోపాల్, శాలు, అంజి గౌడ్,మహేంద్ర,శివ,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్ , మాల పరమేష్, శివ,రవి, రాజు,మహేష్,మధు,వంశీ,తదితరులు పాల్గొన్నారు.



## సొంత ఖర్చులతో.. వార్డు సమస్యలపై దృష్టి

పెబ్బేరు ఫిబ్రవరి 27 (జనం సాక్షి)
పెబ్బేరు పుర పరిధిలోని బిఆర్ఎస్ కౌన్సిలర్ సొంత ఖర్చులతో వార్డు సమస్యలపై దృష్టి సారించారు. శుక్రవారం 8వ వార్డ్ కౌన్సిలర్ శివప్రసాద్ రెడ్డి తన వార్డులో పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలతో పాటు ఎన్నో ఏళ్ల నుంచి పడి ఉన్న మట్టిదిబ్బలను సొంత ఖర్చులతో తొలగించారు పాఠశాలలో చిన్నారులు విద్యార్థినీ విద్యార్థులు ఆడుకోవడానికి వీలుగా పచ్చదనాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు. పాఠశాల ఆవరణలో సౌకర్యవంతంగా తీర్చిదిద్దడానికి శ్రీకారం చుట్టారు. వార్డు ప్రజలు తమపై నమ్మకంతో గెలిపించారని అలాంటివారికి సొంత ఖర్చులతో సమస్యల దృష్టి పెట్టామని కౌన్సిలర్ శివ పసాద్ రెడ్డి తెలిపారు సం.దర్భంగా మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రెస్వామి, వార్డ్ కౌన్సిలర్లు ఎం మన్యం, హరి శంకర్ నాయుడు, మాజీ కౌన్సిలర్, చిన్న ఎల్లారెడ్డి స్థానిక టిఆర్ఎస్ నాయకులు ఎద్దుల సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.



**శివ ప్రసాద్ రెడ్డికి సన్మానం**

నూతనంగా 8 వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించినటువంటి బుసిరెడ్డి శివప్రసాద్ రెడ్డిని శ్రీ వినాయక యూత్ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మాన సన్మానించారు.

# మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది



మహబూబ్ నగర్ అర్బన్ ఫిబ్రవరి 27(జనం సాక్షి): మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే లిశయెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నాబార్డ్ ఆర్థిక సహకారంతో, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ నగరంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన "ఇందిరా మహిళా శక్తి గ్రామ దుకాణం" ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు స్వయంగా తయారు చేసిన పల్లె ఉత్పత్తులు, ఆహార పదార్థాలు, హస్తకళా వస్తువులకు మార్కెట్ వేదిక కల్పించడం ద్వారా వారి ఆర్థిక స్థితి మరింత బలోపేతం అవుతుందని అన్నారు. అని ఆయన స్పష్టం చేశారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే కాకుండా, సమాజంలో గౌరవ స్థానాన్ని సంపాదించుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. "మహిళా శక్తి – రాష్ట్ర శక్తి" అనే నినాదంతో ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైత్రి యాదయ్య, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# నిందుతులను వెంటనే శిక్షించాలి : కెవిపిఎస్

వీపనగండ్ల, ఫిబ్రవరి 28 (జనం సాక్షి ) నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండలం కుమ్మెర గ్రామ మల్లన్న జాతరలో రెండు నెలల చిన్నారి మృతికి సంతాపంగా వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం క్రోవొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండల కుమ్మెర మల్లజాతరలో రెండు నెలల చిన్నారి పాపకు దేవుని అశీసుల కోసం వెళ్లిన రజక దళిత దంపతులు గుడిలోకి వెళ్ళగా తక్కువ కులం వారని అడ్డుకొని చిన్నారి పాప తల్లిదండ్రులపై అగ్రకుల రెడ్డి సామాజిక వర్గ సర్పంచ్,అతని అనుచరులు దాడి చేయడం, ఆ పెనుగులాటలో పాపను తన్నడంతో చనిపోయిందని దారుణానికి కారణమైన నిందు తులను వెంటనే శిక్షించాలని అన్నారు. కుల వివక్ష లేదని చెబుతున్న ప్రభుత్వాలకు ఈ ఘటన కనిపించడంలేదా అని ప్రశ్నించారు. దేశంలో ఏదో



ఒక రూపంలో దళితులపై కులవివక్ష జరుగుతుందని,నేడు ఈ కుల వివక్ష రూపం మాల మాదిగలకే పరిమితం కాకుండా బిసి కులాలపై దాడి జరుగుతుందని,అగ్రవర్ణాలకు అడ్డుతిరిగితే కులవివక్ష ఎవరిని వదలిపెట్టదని అగ్రవర్ణాలు నిరూపించారని అన్నారు. ప్రభుత్వం కుమ్మెర ఘటన జరిగిన వారం కావస్తున్న పూర్తి స్థాయిలో నిందుతులను అరెస్టు చేయలేదని వెంటనే నిందితులను అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కుమ్మెర ఘటనలో బాధితులకు న్యాయం జరిగే వరకు అభ్యుదయవాదులు, మేధావులు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని నిలదీసి, పాప కుటుంబానికి నైతిక మద్దతు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ మండల కార్యదర్శి మురళీ, సిఐటియు నాయకులు ఆశన్న,వెంకటేష్ గౌడ్,రామన్ గౌడ్ ,గీత సంఘం నాయకులు వెంకన్నగౌడ్, కళాకారుడు కృష్ణయ్య,రైతు సంఘం మండల నాయకులు ఈశ్వర్,శరత్ ఎస్ఎఫ్ఐ నాయకులు రామకృష్ణ,నవీన్, కెవిపిఎస్ కార్యకర్తలు రఘు,రాము,శ్రీను,శివ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్‌లకు కౌన్సిలర్లకు సన్మానం

## - అలంపూర్ విజేతలకు కేటీఆర్ అభినందనలు

**.అలంపూర్ ఫిబ్రవరి 27(జనం సాక్షి)**

ఆలంపూర్ నియోజకవర్గంలో విజయం సాధించిన మున్సిపల్ చైర్మన్ లకు కౌన్సిలర్లను శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు ముఖ్య నేతలు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్‌పైనే ఉందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు.
కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని ఆయన విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, పల్లె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు. ఆయన అన్నారు నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమానికి. మున్సిపల్ చైర్మన్.. లు. వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు



# మాజీ కేంద్ర మంత్రి పుంజాల శివ శంకర్ 9వ వర్ధంతి

మక్తల్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : భారత రాజకీయ యవనికపై తనదైన ముద్ర వేసి, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన అపర చాణక్యుడు, మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ పుంజాల శివ శంకర్ 9వ వర్ధంతి సందర్భంగా జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపకులు వాకిటి ఆంజనేయులు ముదిరాజు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాకిటి ఆంజనేయులు ముదిరాజు మాట్లాడుతూ శివ శంకర్ సేవలను కొనియాడారు. ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చి, అత్యున్నత న్యాయస్థానాల్లో న్యాయమూర్తిగా, కేంద్రంలో శక్తివంతమైన మంత్రిగా ఎదిగిన శివ శంకర్ ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ముఖ్యంగా వెనుకబడిన తరగతుల హక్కుల కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రావణ్ కుమార్, కోశాధికారి ఉప్పరి రాజు, మఖ్తల్ మండల అధ్యక్షులు కలల్ రామన్ గౌడ్, ఊట్కూర్ మండల అధ్యక్షులు ఉప్పరి నర్సింహులు, వాకిటి రాకేష్, గుంతలి అంజప్ప, మంగలి రవికుమార్, నరేష్ పాల్గొన్నారు.

# కుంటివాని తాండలో భూమి పూజ

**- పాల్గొన శంకర్ గౌడ్ సాహితి కళావేదిక సర్పంచ్ శిరీష**

శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 27 జనం సాక్షి

శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామం కుంటివాని తాండలో వార్డు సభ్యులు లోక్య నాయక్ ఆహ్వానించిన్నందుకు గండదీపం గరుడస్తంభం భూమిపూజ కార్యక్రమంలో సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ తాటిపాముల గ్రామ సర్పంచ్ శిరీష మధు పాలుగొన్నారు. కుంటివాని తాండలో అభివృద్ధి పనులు లోక్య నాయక్ చెప్పడడం అభినందించదగ్గ విషయం అన్నారు. రాజు నాయక్ మరియు బరికి చంద్రయ్య గృహప్రవేశం చేసిన సందర్భముగా వారి ఇళ్లను సందర్శించి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో తండా వార్డు సభ్యులు లోక్యా నాయక్, మాజీ సర్పంచ్ సత్యం యాదవ్,వార్డు సభ్యులు వెంకటేష్, సురేష్, చంద్రాయుడు, బుచ్చన్న మాజీ ఉపసర్పంచ్ బాలరాజు, కుమ్మరి ఆంజన యులు, భాస్కర్ ,రాములు, హరికృష్ణ, నాగరాజు, రాజు నాయక్, డా.నారాయణ్.సుధాకర్, విష్ణు పాల్గొన్నారు.





# ఘనంగా స్టూడెంట్ లెట్ కాన్ఫరెన్స్

షాద్ నగర్, ఫిబ్రవరి 27(జనంసాక్షి) : షాద్ నగర్ నారాయణ పాఠశాలలో ఘనంగా స్టూడెంట్ లెట్ కాన్ఫరెన్స్ కార్యక్రమం నారాయణ పాఠశాలలో విద్యా సంవత్సరంలోని టర్మ్ 2 ముగింపునకు అనుసంధానంగా విద్యార్థి కేంద్రీయ విద్యకు నూతన నాందిగా స్టూడెంట్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రాముఖ్యతను ప్రిన్సిపల్ మాధవి వివరించారు. విద్యార్థుల టర్మ్ 2లో నేర్చుకున్న పాఠ్యాంశంలోని ప్రతి విషయాన్ని తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులే ప్రదర్శించే కార్యక్రమముగా పేర్కొన్నారు. అంతే కాకుండా విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, కమ్యూ నికేషన్స్ స్కిల్స్, ప్రజెంటేషన్ నైపుణ్యాలన్నీ ఆచరణలో చూపించడానికి దోహదపడుతు ందని పేర్కొన్నారు. తెలంగాణ నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకటరమణారెడ్డి, ఏజిఎం వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ డి స్వాతి లక్ష్మి ,ప్రిన్సిపాల్ మాధవి, ఈ చాంప్స్ కోఆర్డినేటర్ రీనా గుప్తా, వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి, ఏవో శ్రీధర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ పాత్రలో విద్యార్థులు



చిన్నశంకరంపేట ఫిబ్రవరి 27 (జనం సాక్షి)
చిన్నశంకరంపేట మండలం సూరారం పాఠశాలలో విద్యార్థులు ఒకరోజు పాటు ఉపాధ్యాయ పాత్రలో విద్యార్థులకు బోధన చేశారు. ప్రధానోపాధ్యాయులుగా, టి.సంధ్య, మండలవిద్యాధికారిగా, బి వంశీ, జిల్లా విద్యాధికారిగా ఆర్. శివ, అడిషనల్ కలెక్టర్‌గా, పి వైష్ణవి,జిల్లా కలెక్టర్ గా, ఆర్.నవనీతలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గజిటెడ్ ప్రధానో పాధ్యాయులు సిహెచ్. సాయిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్లు

సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) : సిద్దిపేట అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ హమీద్ ను శుక్రవారం రోజు కలెక్టర్ కార్యాలయం లో మున్సిపల్ కమిషనర్ల బృందం కలిసి వారికి పూల మొక్కను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ లు అశ్రిత్ కుమార్ (సిద్దిపేట), మల్లికార్జున్ (హుస్నాబాద్), వెంకట గోపాల్ (గజ్వేల్), రమేష్ (దుబ్బాక) లు పాల్గోన్నారు.





## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి

మక్తల్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి)
రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా మక్తల్ పట్టణంలోని అయ్యప్ప డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు, సురక్షితమైన డ్రైవింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ యువత రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, వెనుక కూర్చునే వారు కూడా హెల్మెట్ వినియోగించాలన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో తలకు గాయాల తీవ్రత తగ్గి ప్రాణ నష్టం నివారించవచ్చని తెలిపారు. అలాగే మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి నిర్లక్ష్యపు చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి తన కుటుంబం, సమాజ భద్రత దృష్ట్యా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ సురక్షితమైన డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దోమలను నివారించేందుకు చర్యలు

– మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



పెబ్బేరు ఫిబ్రవరి 27 (జనం సాక్షి) : పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతల్లో భాగంగా దోమల నివారణకు తక్షణ చర్యలు చేపడతామని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పుర పరిధిలో5వ వార్డుల్లో వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, కౌన్సిలర్లు భాగ్యలక్ష్మి శివ, తాటికొండ కృష్ణ, జములమ్మ, మున్సిపల్ కమిషనర్ కాజా అరుఫుద్దీన్ తో కలిసి దోమల నివారణ మందు పిచికారీ (ఫాగింగ్) కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు. ఈ సంద ర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందుస్తు జాగ్రత్తగా పట్టణంలోని అన్ని వార్డులలో హైపో క్లోరైడ్ ద్రావణం చల్లించడంతో పాటు, డ్రెయినేజీల్లో యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి వీధిలోనూ సాయంత్రం వేళల్లో ఫాగింగ్ యంత్రాల ద్వారా పొగ వదిలేలా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటించాలని, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఇన్ స్పెక్టర్లు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముడుమాల్‌లో స్వపరిపాలన దినోత్సవం

కృష్ణ, ఫిబ్రవరి 27 (జనం సాక్షి): కృష్ణా మండలంలోని ,ముడుమాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వపరిపాలన నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా ముస్తాబై ఆస్తుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణా మండల విద్యాధికారి నిజాముద్దీన్ మాట్లాడారు. ఈనాటి సుపరిపాలన దినోత్సవంలో జిల్లా కలెక్టర్గా కార్తీక్ జిల్లా విద్యాధికారిగా నితిన్ మండల విద్యాధి కారిగా నవదీప్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా ఎం శిల్పా ఉపాధ్యాయులుగా ఐశ్వర్య అమృత అలేఖ్య అనిత పద్మిని అశ్విని నర్సింలు బద్రీనాథ్ తదిత రులు పాత్రలను అనుసరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కురుమయ్య జనార్దన్ రెడ్డి శ్రీనివాస్ మాధవి రమేష్ తిమ్మప్ప మీనా కుమారి కలీం పాల్గొన్నారు.




## పెండింగ్ బిల్లుల కొరకు సిఎస్‌ను కలిసిన అలంపూర్ ఎమ్మెల్యే విధేయుడు

అలంపూర్ ఫిబ్రవరి 27 జనం సాక్షి)
అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని మన ఊరు మనబడి కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించాలన, అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని శుక్రవారం హైదరాబాదులో తెలంగాణ సీఎస్ కె. రామకృష్ణారావు తో ఎమ్మెల్యే విజయుడు భేటీ అయ్యారు. అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి, పనుల గురించి ముఖ్యంగా పాఠశాలల ఆధునీకరణ పనులపై అలంపూర్ శాసనసభ్యులు విజయుడు శుక్రవారం హైదరాబాద్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు కలిసి నియోజకవర్గంలోని పలు పెండింగ్ అంశాలపై చర్చించి, వారికి అధికారికంగా వినతి పత్రం సమర్పించారు.

ఈ భేటీలో ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ ప్రధానంగా ప్రస్తావించిన అంశాలు "మన ఊరు – మన బడి" పెండింగ్ బిల్లులు నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల్లో పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు రావాల్సిన బిల్లులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, దీనివల్ల వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు.



ఈ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని కోరారు.
**అసంపూర్తి పనుల పూర్తి:** నిధుల కొరత లేదా ఇతర కారణాలతో ఆగిపోయిన పాఠశాలల పనులను త్వరితగతిన పునఃప్రారంభించి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని విన్నవించారు. **నియోజకవర్గ అభివృద్ధి :** విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ, అలంపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం నుండి పూర్తి సహకారం కావాలని ఎమ్మెల్యే కోరారు. సీఎస్ స్పందిస్తూ ఎమ్మెల్యే విజయుడు సమర్పించిన వినతిపై సీఎస్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి, పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేయిస్తానని మధ్యలో వాగిన పనులను పై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు డా.కురువ విజయ్ కుమార్,వెంకట్రాముడు, రఘురెడ్డి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## సమాజములో పెడధోరణి వల్ల న్యాయవాదులకు రక్షణ కరువైంది

### న్యాయవాదుల రిలే దీక్షలకు మద్దతు ఇచ్చిన మాజీ మంత్రి



వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 27 జనంసాక్షి
సమాజములో పెడధోరణి వల్ల న్యాయవాదులకు రక్షణ కరువైందని,మాజీ మంత్రి సీనియర్ న్యాయవాది సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి ,గత నాలుగు రోజులుగా వనపర్తి జిల్లా న్యాయవాదులు, తమ రక్షణ కోసం చట్టం కావాలని డిమాండ్ చేస్తూ, నిర్వహిస్తున్న నిరాహార దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజములో పెడధోరణుల వల్ల, న్యాయవాదులకు రక్షణ లేకుండా పోతుందని, వారి రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఎటువంటి కేసునైనా నేను వాదించను అనే హక్కు న్యాయవాదికి లేదని, కక్షిధారునికి న్యాయం చేయడమే న్యాయవాది వృత్తి ధర్మమని, అంతమాత్రాన కక్ష్య పెంచుకొని దాడులు చేయడం అవివేకమని ఆయన పేర్కొన్నారు. సమాజ నడవడిక ఎట్లా ఉన్నా యువ న్యాయవాదులు సీనియర్ న్యాయ వాదుల సలహాలతో న్యాయాన్ని నిలబెట్టాలని అన్నారు. వృత్తిలో ఈర్ష్య దేశాలు వదలి తమ ప్రవీణ్యతతో మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతూ, న్యాయ వాదులు చేస్తున్న పోరాటానికి మా పూర్తి మద్దతు ఉంటుందని నిరంజన్ రెడ్డి అన్నారు.

## రాష్ట్రస్థాయిసీఎం కప్ ఖోఖో పోటీలో ఎంపికైన మహేష్

అభినందించిన సంగీత



నారాయణపేట ఫిబ్రవరి 27(జనం సాక్షి):
నారాయణపేట స్టేడియం గ్రౌండ్లో జరిగిన సీఎం కప్ 2వ ఎడిషన్ ఖోఖో పోటీలు జరిగాయాయి. అందులో జిల్లా స్థాయిలో జరిగిన ఖోఖో పోటీలలో జాజాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన అమ్దిపూర్ మహేష్ కుమార్ 8వ తరగతి విద్యార్థి నల్గొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో ఎంపికయ్యా డు.ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జాజాపూర్ గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తెచ్చినందుకు విద్యార్థిని జాజాపూర్ గ్రామ సర్పంచ్ కె.సంగీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి అభినందించారు. జిల్లా స్థాయి, రాష్ట్రస్థాలో జరిగే పోటీలలో జాజాపూర్ పాఠశాల నుండి ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొని గ్రామానికి మంచి పేరు తేవాలని గ్రామ సర్పంచ్ అన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందము విద్యార్థిని అభినందించారు. ఫిసికల్ డైరెక్టర్ నర్సింలు భాను ప్రకాష్ మధుసూదన్ నరసింహ నిర్మల శిరీష రఘురాం రెడ్డి, రాములు పాల్గొన్నారు.



## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన 16వ వార్డ్ కౌన్సిలర్

మక్తల్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి)
తెలంగాణ రాష్ట్ర పాడి, పశుసంవర్ధక, డెయిరీ, క్రీడా, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరిని శుక్రవారం మక్తల్ 16వ వార్డ్ కౌన్సిలర్ అల్కారి పావని, కాంగ్రెస్ పార్టీ మక్తల్ టౌన్ ప్రెసిడెంట్ అల్కారి రవికుమార్ పూలకుండీ ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 16వ వార్డ్ లో పలు అభివృద్ధి పనుల గురించి మంత్రి వద్ద ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి మంత్రి భరోసా ఇచ్చారని, ఇప్పటికే సీసీ రోడ్లు డ్రైనేజీలు, తాగునీటి పైప్ లైన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరికి వార్డు ప్రజలు, స్థానిక నాయకుల తరపున ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకు వచ్చి, స్థానిక వార్డు తోపాటు మక్తల్ మున్సిపాలిటీ ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు మంత్రి వాకిటి శ్రీహరి కృత నిశ్చయంతో ఉన్నారని, ప్రతి ఒక్కరి తరపున పేరు పేరునా మంత్రి వాకిటి శ్రీహరికి ధన్యవాదాలు తెలిపారు.

# పరీక్షల దృష్ట్యా చదువుపై పూర్తి ఏకాగ్రత పెట్టాలి

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 27 (జనం సాక్షి)
పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో, విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. శుక్రవారం జిల్లాలోని కంది మండలం,కాశీపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (మైనార్టీ )ను,అంగన్‌వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆకస్మికంగా పరిశీలించారు.

మొదట పాఠశాలలో తరగతి గదులు, వాష్‌రూములు, ఆవరణ పరిశుభ్రతను పరిశీలించిన కలెక్టర్, మధ్యాహ్న భోజన నాణ్యత ను పరిశీలించారు.మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని స్పష్టంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్ ప్రావీణ్య, పరీక్షలు దగ్గర పడుతున్నందున సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. స్పెషల్ క్లాసులు జరుగుతున్నాయా, సిలబస్ పూర్తి అయ్యిందా అనే అంశాలపై విద్యార్థుల



నుండి వివరాలు తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని కృషితో ముందుకు సాగితే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని ప్రోత్సహించారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్ ప్రతి రోజు శుభ్రత తప్పనిసరిగా ఉండాల నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి మౌలిక వసతులు, పిల్లలకు అందిస్తున్న ఆహారం, మెనూ అమలు పరిస్థితులను పరిశీలించారు. చిన్నారులకు పంపిణీ చేసే షూలు అందరికీ చేరాయా? అనే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. తరువాత ఇందిరమ్మ ఇండ్ల



నిర్మాణాల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు . గ్రామంలో మంజూరైన ఇండ్ల సంఖ్య, నిర్మాణ దశలు, లబ్ధిదారుల ఖాతాల్లో నిధుల జమ పరిస్థితులపై ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈలతో సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లకు ఫోటో కాప్చరింగ్ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బివిఆర్‌ఐటిలో ఘనంగా రెండొవ రోజు డైనమిక్ పోటీలు

**మెకానిక్ బాజా సే ఇండియా 2026**

జనం సాక్షి ఫిబ్రవరి 27 నర్సాపూర్
నర్సాపూర్ పట్టణంలో ని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మెకానికల్ బాజా సే ఇండియా 2026 రెండొవ రోజు వివిధ విభాగాల్లో బగ్గీల శక్తి సామర్థత పోటీ పరీక్షలు ఘనంగా నిర్వ హించటం జరిగిందని ఎం బాజా సే ఇండియా కన్వీనర్ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళికృష్ణ, ప్రొఫెసర్ అఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారు అన్నారు. రెండో రోజు ఉత్సా హభరిత వాతావరణంలో విద్యార్థులు తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలను యాక్సిలెరోటిన్, స్లెడ్ పుల్, మానెటవేరాబిలిటీ, సస్పెన్షన్ ట్రాక్షన్ వంటి కీలక పరీక్షల్లో బగ్గీల జట్లు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించాయి. యం బాజా 2026 సహ-కన్వీనర్ లలితా పాత్ర మాట్లాడుతూ,విద్యార్థి జట్లు ఒకే రోజు టెక్నికల్ ఇన్‌స్పెక్షన్లు, కాస్ట్, వాలి డేషన్, సస్టైనబిలిటీ, ఇన్నోవేషన్ వంటి స్టాటిక్ ఈవెంట్లను సమర్థంగా నిర్వహించడంతో పాటు స్లెడ్ పుల్, మానెటవేరాబిలిటీ, సస్పెన్షన్ ట్రాక్షన్ వంటి డైనమిక్ పరీక్షలను సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించామని చెప్పారు. టెక్నికల్ ఇన్‌స్పెక్షన్ లో భాగంగా భద్రతా తనిఖీల కోసం



జట్లు తమ వాహనాలను నిర్దేశిత నియమాల ప్రకారం పరిశీలించిన అనంతరం సాయంత్రం వరకు 36 జట్లు టెక్నికల్ ఇన్‌స్పెక్షన్‌ను విజయవ ంతంగా పూర్తి చేశాయి. బ్రేక్ టెస్ట్ టెక్నికల్ ఇన్‌స్పెక్షన్ పూర్తి చేసిన జట్లు బ్రేక్ టెస్ట్‌కు అర్హత సాధించాయి. 100 అడుగుల దూరంలో 40 కిమీ/గం వేగంతో వాహనం నడిపి, ఫినిష్ లైన్ వద్ద నాలుగు చక్రాలనూ లాక్ చేయడం ఈ పరీక్ష లో ముఖ్య ప్రమాణం. రెండో రోజు ముగిసే సమ యానికి 17 జట్లు బ్రేక్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసి తదుపరి డైనమిక్ ఈవెంట్ల లోనికి ప్రవేశించాయి. భద్రతా తనిఖీలు పూర్తి చేసిన జట్లు స్లెడ్ పుల్, యాక్సిలరేషన్, యుక్తి, సస్పెన్షన్ మరియు ట్రాక్షన్ వంటి డైనమిక్ ఈవెంట్లలో పాల్గొన్నాయి. ద్రోణాచార్య ఫ్యాకల్టీ అడ్వైజర్ల అవార్డు కోసం నిర్వహించిన గ్రూప్ చర్చల అనంతరం ఎంపికైన అధ్యాపకులకు ఇంట ర్వ్యూలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బాజా సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి జతిన్ గార్గ్ మాట్లాడుతూ, "మెకానికల్ బాజా సే ఇండియా లో పాల్గొనే అన్ని జట్లకు కొత్త హోండా జి ఎక్స్ 430 ఇంజిన్‌ను పరిచయం చేయడం ఆనందంగా ఉంది. హోండా ఇండియా పవర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ విద్యార్థులకు సబ్సిడీ ధరలో ఈ ఇంజిన్‌ను అందిస్తోంది. 425 సీసీ సామర్థ్యంతో కూడిన +ఠ430 ఇంజిన్ 3600 ఆర్ పి ఎమ్ వద్ద 12.87 హెచ్ పీ శక్తిని, 2500 ఆర్ పి ఎమ్ వద్ద 27.7 ఎన్ ఎమ్ గరిష్ఠ టార్క్‌ను అందిస్తుంది. ఇది ఆఫ్-రోడ్ పరిస్థితుల్లో అద్భుత పనితీరు, దీర్ఘకాలిక నమ్మకాన్ని కల్పిస్తుంది. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న సూత్రాలను వాస్తవ ప్రపంచ ఇంజనీరింగ్ పరిష్కారాలుగా మార్చ గలరని మేము విశ్వసిస్తున్నాము, అని తెలిపారు ఈ కార్యక్రమాల్లో బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, మెనేజర్ బాపిరాజు బాలారాజ్ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు తదితరులు పాల్గొన్నారు

**ఏకగ్రీవంగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడుగా**

# దోసపల్లి సర్పంచ్ బిరాదర్ దత్తు

మనూర్,ఫిబ్రవరి27(జనంసాక్షి):
సంగారెడ్డి జిల్లా మనూరు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా దోసపల్లి గ్రామ సర్పంచ్ బిరాధర్ దత్తు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం మనూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచులు దోసపల్లి సర్పంచ్ బిరాదర్ దత్తును ఏకగ్రీవంగా మనూరు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఉపాధ్యక్షుడిగా రానాపూర్ సర్పంచ్ ఎంబడి సంగారెడ్డిని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బె ల్లాపూర్ సర్పంచ్ రేష దిగంబర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా తుమ్మునురు సర్పంచ్ సంజీవులు,కమిటీ సభ్యులుగా ముగుదంపూర్ సర్పంచ్ మోహన్ రెడ్డి,బోరంచ సర్పంచ్



బీరప్పలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిరదర్ దత్తు మాట్లాడుతూ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆయా గ్రామాల సర్పంచ్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



రేగోడ్,ఫిబ్రవరి27(జనంసాక్షి): విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా రేగోడు మండల పరిధిలోని గజవాడలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక రేగోడ్ ఎస్సై పోచయ్య తెలిపిన వివరాల ప్రకారం గజవాడ గ్రామానికి చెందిన కుమ్మరి వెంకయ్య(65) వ్యవసాయం చేసుకుం టూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఉదయం 7 గంటల ప్రాంతంలో తన ఇంటి ముందు గల రేకుల షెడ్డుకు ఉన్న బుట్టలో తన బ్రష్‌ను తీసుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు కుడి చేతికి కరెంట్ షాక్ తలిగి కిందపడ్డాడు. వెంకయ్య తల వెనుక భాగంలో బలమైన గాయం తగిలి మరణించినట్లుగా ఎస్సై పోచయ్య తెలిపారు.మృతుడి భార్య కుమ్మరి ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



వెల్దుర్తి ఫిబ్రవరి 27 జనం సాక్షి : మాసాయిపేట జిల్లా పరిషత్ హై స్కూల శుక్రవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చుకున్నారు తోటి విద్యార్థులే విద్యార్థులకు పాఠాలు బోధించడం ఎంతగానో ఆనందంగా ఉందని భవిష్యత్తులో చాలామంది విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకొని సమాజాన్ని బాగు చేయుటకు కృషి చేస్తామన్నారు. మండల విద్యాధికారిగా రమేష్ ప్రధానోపాధ్యాయురాలుగా గీత డీఈవోగా శ్వేత, మాథ్స్ టీచర్‌గా సరిత పిఈటిగ నరేష్ ఆయా తరగతులకు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

## మైనర్ బాలికపై లైంగిక వేధింపులు

**ఇద్దరు నిందితులు అరెస్ట్**

గద్వాల టౌన్ ఫిబ్రవరి 27 జనంసాక్షి : గద్వాల మండలంలోని ఒక గ్రామంలో మైనర్ బాలికపై లైంగిక వేధింపులు జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాలికను వేధింపులకు గురిచేసినట్లు వచ్చిన ఫిర్యాదుతో పోలీసులు తక్షణమే స్పందించారు. ఈ కేసులో నిందితులుగా భావిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతు న్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు.

# పట్టపగలే మహిళ మెడలో పుస్తెల తాడు అపహరణ

జడ్చర్ల, ఫిబ్రవరి 27 (జనంసాక్షి): పట్టణంలో దొంగలు బరితెగించారు. దొంగతనాలకు పాల్పడుతున్న తీరు స్థానికంగా కలకలం రేపుతోంది. శు క్రవారం ఒకే బైక్‌పై వచ్చిన ముగ్గురు దుండగులు ఒక మహిళ మెడలోని రెండు తులాల పుస్తెల తాడును లాక్కెళ్లిన ఘటన చోటు చేసుకుంది. బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులోని కృష్ణారెడ్డి నగర్ లో మంజుల అనే మహిళ లక్ష్మీనరసింహ కిరాణం జనరల్ స్టోర్ తో పాటు లేడీస్ టైలరింగ్ నడిపిస్తోంది. ఈ క్రమంలో బైక్ పై వచ్చిన ముగ్గురు దుండగుల్లో ఒకరు కిరాణా షాపులోని మహిళ వద్దకు వెళ్లి వాటర్ బాటిల్ కావాలని అడిగి, ఆమె దుండగుడికి వాటర్ బాటిల్ ఇచ్చే క్రమంలో కౌంటర్ వద్దకు రాగానే క్షణాల్లో ఆమె మెడలోంచి పుస్తెలతాడు లాక్కొని ద్విచక్ర వాహనంపై పరారయ్యారని, దీంతో ఒక్కసారిగా షాక్ కు గురైన మహిళ కేకలు వేస్తూ బయటికి వచ్చింది. దుండగులు వేగంగా ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. ఈ ఘటన మొత్తం సీసీ కెమెరాలో రికార్డు అయింది. బాధిత కుటుంబ సభ్యులు విషయాన్ని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే జడ్చర్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై వెంటనే స్పాట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. అపరిచితుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# విద్యాభివృద్ధి చేసిన సేవలు చిరస్మరణీయం

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

పెద్ద శంకరంపేట ఫిబ్రవరి 27 (జనం సాక్షి)

పెద్ద శంకరంపేట మండలంలో విద్యాభివృద్ధికి మండల విద్యాధికారి డి వెంకటేశం చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేటలో బాయ్ కాడి పద్మయ్య ఫంక్షన్ హాల్ లో మండల విద్యాధికారి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వెంకటేశం ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి డి వెంకటేశం దంపతులను పూలమాలలు శాలువాలతో సన్మానించిన అనంతరం మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరితో వెంకటేశం సౌమ్యంగా అందర్నీ కలుపుకొని పోయే వ్యక్తిగా ఉంటారన్నారు. అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి పోలీస్ సిబ్బందితోపాటు. ఆయా ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర జిల్లా మండల నాయకులు ఉద్యోగ విరమణ పొందిన వెంకటేశం పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ పార్టీల నాయకులు. ఆయా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల సిబ్బంది . పలువురు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర జిల్లా మండల నాయకులు. వివిధ పార్టీల మండల నాయకులు ఉపాధ్యాయ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## తీగలకుంటపల్లి గ్రామంలో కూల్ మినరల్ ప్లాంట్ ప్రారంభించిన సర్పంచ్ స్వర్ణలత, సురేందర్ రెడ్డి

కోహెడ ఫిబ్రవరి 27:( జనంసాక్షి): మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలో సర్పంచ్ మ్యాకల స్వర్ణలత – సురేందర్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం వాటర్ ప్లాంట్ లో కూల్ వాటర్ మిషన్ ప్రారంభోత్సవం చేశారు. గ్రామ ప్రజలు అందరు కూల్ వాటర్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాగుల మహేష్ వార్డ్ సభ్యులు జాలిగం మనీషా సంపత్, తాడిచెట్టు అపర్ణ –రాజు, దయ్యాల స్వప్న– మహేందర్, పెరుగు సంజీవరెడ్డి, రేవోజు శంకర్, యటాల మహేందర్, నక్క పరమేశ్వర్ రెడ్డి, వాటర్ ప్లాంట్ డైరెక్టర్ కొమ్మిడి సంజీవరెడ్డి,కారోబార్ వెంకట్ రెడ్డి ,మాజీ



సర్పంచ్ మ్యాకల చంద్రశేఖర్ రెడ్డి, పొన్నాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డు సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తా

తూప్రాన్ ఫిబ్రవరి 27 (జనం సాక్షి) :

13వ వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని వార్డు కౌన్సిలర్ షర్మిల రాములు తెలిపారు 13వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లో కూరుకుపోయిన మట్టిని వాడు ప్రజలు కౌన్సిలర్ దృష్టికి తీసుకురావడంతో మున్సిపల్ చెందిన సఫాయి కార్మికులచే శుభ్రం చేయించారు. వాడులో ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్న తనకు తెలిపాలని కోరారు.



## ప్రమాదం జరిగితే కానీ స్పందించరా ?



పుల్కల్, ఫిబ్రవరి 27 (జనం సాక్షి) : ప్రమాదం జరిగితే కానీ స్పందించరా అని మండల ప్రజలు వాపోతున్నారు. మండల పరిధిలోని బస్వాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాల వదలగానే సాయంత్రం ప్రమాదకరంగా ఉన్న కెనాల్ కాలువ కల్వర్టుపై కూర్చుంటారు. వివిధ గ్రామాలకు వెళ్లే విద్యార్థులు బస్సుల కోసం అక్కడే వేచి ఉంటారు. మరిచిపోయి కనుక వెనకాలకు జరిగితే ప్రమాదంలో పడిపోయినట్లే, పలుమార్లు అక్కడినుంచి వెళ్లే ఉన్నతాధికారులు ఈ విషయాన్ని గమనించి విద్యార్థులు కల్వర్టు పై కూర్చోకుండా చూడాలి. ఒకవేళ ఏదైనా అనుకోని సంఘటన జరిగితే బాధ్యులు ఎవరు అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రమాదం జరిగితే కానీ స్పందించరా అని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## వెల్దుర్తి హైస్కూల్లో ఘనంగా ఫేర్వెల్ డే




– జిల్లా విద్యాధికారిని సన్మానించిన ఉపాధ్యాయులు

వెల్దుర్తి ఫిబ్రవరి 27 జనం సాక్షి

వెల్దుర్తి మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ప్రభుత్వ పాఠశాల ఫేర్వెల్ డే లో జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఇచ్చే వీడుకోలు సమావేశంలో విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్య అధికారిని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఫేర్వెల్ డే కార్యక్రమాలు పరస్పర స్నేహభావాన్ని పెంచుతాయన్నారు 10వ తరగతి వార్షిక పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని మంచి మార్కులతో రాణించాలని ఆమె సూచించారు పరీక్ష



నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ప్రతి విద్యార్థి చదువుకునేలా తమ ఉపాధ్యాయులు సిబ్బంది రోజువారిగా విద్యార్థుల దినచర్య స్టడీని ఎప్పటికప్పుడు ఫోన్ల ద్వారా పర్యవేక్షించాలన్నారు డీఈఓ ను ఉపాధ్యాయ బృందం ఘనంగా శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య జిల్లా క్రీడల అధికారి రమేష్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## కాలువ మరమ్మతులుకు వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్థిక సహాయం

సిద్దిపేట , ఫిబ్రవరి 27 (జనం సాక్షి)

చిన్నకోడూరు మండలంలోని రంగనాయకసాగర్ కాలువ నుండి ఎల్లమ్మ జాలు మీదుగా దేవతల ఒర్రె ద్వారా మేడిపల్లి మంగనోని కుంటకు సాగునీటి కోసం తీసిన కాలువ పనులు మధ్యలో ఆగిపోగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ సమస్యపై రైతులు వంగ రాజేశ్వర్ రెడ్డి ని కలిసి తెలియజేయగా, ఆయన వెంటనే స్పందించి అదే రోజు రాత్రి 9 గంటల సమయంలో స్వయంగా కాలువ ప్రాంతాన్ని పరిశీలించారు. కాలువ ద్వారా నీటి ప్రవాహం ఎలా జరుగుతోందో పరిశీలించి, రైతుల సమస్యను అర్థం చేసుకున్నారు. తన వంతు సహాయంగా రైతులకు 10,000 రూపాయల ఆర్థిక సహాయం ను పంపారు, సాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రైతులందరూ వంగ రాజేశ్వర్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాలువ మరమ్మత్తులకు సహకరించిన రైతులకు వంగ రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు పిట్టల భీమయ్య, ఊపిరెడ్డి రాజిరెడ్డి, కాశ బోయిన దేవయ్య, బోనాల బాలయ్య, నూనె పోచయ్య, గుమ్మం తిరుపతి, తదుపరి నాయకులు రోహిత్ రెడ్డి, అల్లెపు సందీప్, పడిగే లింగం పాల్గొని వంగ రాజేశ్వర్ రెడ్డి పంపిన ఆర్థిక సాయం మేడిపల్లి రైతులకు అందజేయడం జరిగింది.

# రోడ్డు బాగు చేయాలని నిరసన



జహీరాబాద్,పిబ్రవరి 27(జనం సాక్షి):సంవత్సరాల తరబడి రోడ్డు బాగు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల తీరు కు నిరసనగా మూడు గ్రామాల ప్రజలు రోడ్డు పై బైటయించారు.

ఏండ్ల తరబడి నుండి రహ్మత్ నగర్, అల్గోల్, పొట్పల్లి, ఎల్గొయ్ గ్రామాలకు వెళ్లే రోడ్డు ద్వంసం అయి, గుంతలు పడి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ,ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి చూసి రోడ్డును వేయాలని ఆయా గ్రామాల ప్రజలు శు క్రవారం నాడు రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ దారిగుండా వాహనాలపై వెళ్లే వారు సైతం ఆ గుంతలలో పడి గాయాల పాలైన సంఘటనలు చాలానే ఉన్నాయని వారు తెలిపారు. ఈ విషయమై అధికారులకు, నాయకులకు ఎన్ని సార్లు విన్నవించిన ప్రయోజనం లేకపోవడంతో ఈ విదంగా నిరసన తెలుపుతున్నామన్నారు.ఇంతకు ముందు తాము ధర్నా చేయగా అధికారులు, నాయకులు హామీలు ఇచ్చారని అయినా రోడ్డు వేయలేదని, రోడ్డు మరింత అధ్వాన్నంగా తయారైందని, పెద్ద పెద్ద వాహనాలు వెళ్లి రోడ్డు మరింత పాడవుతోందని, ఈ రోడ్డు పై వెళ్లే ప్రజల వాహనాలు దెబ్బ తింటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రోడ్డు బాగు చేయాలని అల్గోల్ సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.లేని యెడలా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని అయన స్పష్టం చేసారు. పోలీసుల జోక్యంతో నిరసనను విరమించారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చర్యలు

## జహీరాబాద్‌లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు : జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్

జహీరాబాద్,ఫిబ్రవరి 27(జనం సాక్షి): ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు అరైవ్ అలైవ్ -- 2026 రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జహీరాబాద్ పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను అయన ప్రారంభించారు. పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ, పస్తాపూర్ చౌరస్తాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ,అనంతరం ఎస్.వి. ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా ఐ-చెకప్ మెడికల్ క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమమే “అరైవ్ అలైవ్ - 2026” అని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో జహీరాబాద్ ఒకటని, ఇతర రాష్ట్రాలను కలుపుతూ ఉన్న జాతీయ రహదారుల వలన ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉంటుందని, ఈ సమస్యను తగ్గించేందుకు ఆదర్శనగర్ కాలనీ, పస్తాపూర్ చౌరస్తాలలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులు, లారీలు, ఆటోలు నడిపే డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చూపులో లోపాలు ఉన్న వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. కచ్చితమైన కంటి చూపు ఉన్నప్పుడే ఎలాంటి పరిస్థితుల్లోనైనా సురక్షితంగా డ్రైవింగ్ చేయగలమని అన్నారు. ప్రతిరోజు పాఠశాలలు, కాలేజీలు, కార్యాలయాలకు వెళ్లే ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. వాహనాలను పరిమిత వేగంలో నడుపుతూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అతి వేగం ప్రమాదకరమని గుర్తు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మీకే కాకుండా మీ కుటుంబ సభ్యులకు, తోటి వాహనదారులకు కూడా రక్షణ కల్పిస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ యజమానిని కోల్పోతే ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని గుర్తు చేశారు. డ్రైవర్లు వాహనాల కండిషన్‌ను తరచూ తనిఖీ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. మద్యం మత్తులో ఏకాగ్రత కోల్పోవడం వల్ల ప్రమాదాలకు దారితీయవచ్చని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, ఇన్‌స్పెక్టర్లు శివలింగం, హనుమంతు, మున్సిపల్ చైర్మెన్ యూనస్, వైస్ చైర్మెన్ శిరిషా-సురేందర్ రెడ్డి, కమిషనర్ జైత్రం, ఆర్.టి.సి డిపో మేనేజర్ స్వామి, మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, టౌన్, రూరల్ ఎస్ఐలు వినయ్ కుమార్, కాశీనాథ్ తదితర సబ్-డివిజన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.





## పౌష్టికాహారం అందించాలి

చిన్నశంకరంపేట ఫిబ్రవరి 27( జనం సాక్షి)
చిన్నశంకరంపేట మండలం చందాపూర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ స్వప్న ఆధ్వర్యంలో రెండవ ఈవెంట్ లో భాగంగా నాలుగవ శుక్రవారం నాడు గర్భవతులకు శ్రీమంతం ఫంక్షన్ నిర్వహించడం జరిగిందని అంగన్వాడీ టీచర్ స్వప్న తెలిపారు కేంద్రం కు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం తో పాటు గుడ్లు పాలు అందిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు తోట వ్వ, వివో లీడర్ శ్యామల, అంగన్వాడి ఆయా స్వరూప, గర్భవతులు బాలింతలు తల్లులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పరీక్షలో సత్తా చాటిన పీఎంశ్రీ కూచన్ పల్లి విద్యార్థిని కీర్తి ప్రియ



మెదక్, ఫిబ్రవరి 27 (జనం సాక్షి): హైదరాబాదులో జరిగిన రాష్ట్ర ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన భౌతిక రసాయన శాస్త్ర ప్రతిభ పరీక్షలో మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం కు చెందిన పిఎంశ్రీ కూచన్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని కీర్తీ ప్రియ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాచారం మధుమోహన్ శుక్రవారం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని ఆయన తెలిపారు. 50 మార్కులకు గాను 32 మార్కులు వచ్చినట్లు. తెలిపారు. ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ గాజర్ల రమేష్ చేతుల మీదుగా విద్యార్థి నగదు 2000 రూపాయలు , సైన్స్ కిట్, ప్రశంసా పత్రాన్ని విద్యార్థినికి అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కీర్తిప్రియలు అభినందించారు.



# డ్రైవర్ల చూపు మెరుగైతే ప్రమాదాలు తగ్గుతాయి

## “అరైవ్ అలైవ్ -- 2026” రెండో దశలో ఉచిత కంటి పరీక్షలు




మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27 (జనం సాక్షి ): రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా చేపట్టిన “అరైవ్ అలైవ్ ” రెండవ దశ కార్యక్రమం మెదక్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మెదక్ పట్టణంలోని బస్సు డిపో ప్రాంగణంలో బస్సు డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ప్రారంభించారు. మెదక్ టౌన్ పోలీస్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి స్థానిక వైద్యుల సహకరంతో బస్సు డ్రైవర్లకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించి, దూరదృష్టి లోపం, చూపు మందగించడం, కంటి ఒత్తిడి వంటి సమస్యలు ఉన్న డ్రైవర్లను గుర్తించారు. చూపు సమస్యలు ఉన్న డ్రైవర్లకు ఉచితంగా కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ చట్టాలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు. అధిక వేగం, లేన్ క్రమశిక్షణ లోపం, అలసటతో వాహనం నడపడం వంటి అంశాలు ప్రమాదాలకు దారితీస్తాయని వివరించారు. ప్రయాణికుల ప్రాణ భద్రత డ్రైవర్ల బాధ్యతేనని తెలిపారు. అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ, డ్రైవర్లలో చూపు సంబంధిత సమస్యలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతున్నాయని తెలిపారు. అందువల్ల ప్రతి డ్రైవర్ కాలానుగుణంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సరైన చూపు, ఆరోగ్యంపై శ్రద్ధ, ట్రాఫిక్ నియమాల కట్టుదిట్టమైన పాటన ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా డ్రైవర్లలో అవగాహన పెరిగి, రోడ్డు ప్రమాదాల నివారణకు గణనీయంగా దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిపో మేనేజర్ సురేఖ, మెదక్ టౌన్ సీఐ మహేష్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా అగ్రికల్చర్ మెకానిక్స్ వార్షికోత్సవం

నంగునూరు, ఫిబ్రవరి 27 (జనం సాక్షి) : దేశానికి వెన్నెముకైన వ్యవసాయ రంగంలో మెకానిక్స్ పాత్ర అత్యంత కీలకమని అగ్రికల్చర్ మెకానిక్స్ సంఘం కమిటీ అధ్యక్షుడు మల్లేశం అన్నారు. నంగునూరులో నిర్వహించిన సంఘం 5వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సాగులో మోటార్లు, యంత్రాల వినియోగం పెరిగిన తరుణంలో మెకానిక్స్ పరోక్షంగా రైతులకు ఎంతో తోడ్పాటునందిస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు తమ సేవలను గుర్తించలేదని, ప్రస్తుత ప్రభుత్వం తమ శ్రమను గుర్తించి తగిన ప్రోత్సాహకాలు అందించాలని ఆయన కోరారు. తద్వారా వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.పాలక వర్గ సభ్యులు.. జిల్లా కార్యవర్గ నాయకులు..పప్పు సురేందర్ ఇతర మెకానిక్ లు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




పుల్కల్ , ఫిబ్రవరి 27 (జనం సాక్షి) : మండల పరిధిలోని శివంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా సంపూర్ణ, ఎంఈఓ గా మౌనిక, డీఈవోగా నితిన్, కలెక్టర్ గా భార్గవిలు అలరించారు.అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడమే కాకుండా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ, ఉపాధ్యాయులు వీరేశం శైలజ విద్యార్థులను అభినందించారు.

# రాష్ట్రంలో పాలన గాలికి..

పూజలు నిర్వహించి, అర్చకులు హరీష్ రావు నీ వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం ఈ కార్యక్రమంలో హరీష్ రావు మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామం రైతులు జిల్లాలోని ఆదర్శవంతమైన రైతులని కష్టపడి పని చేస్తారని , గతంలో గ్రామంలో 500 ఎకరాల రైతుల భూములు మురంబాద్ గ్రామ పరిధిలో ఉండి ఆన్లైన్ కాకపోవడంతో రైతుబంధు రాక చాలా ఇబ్బంది పడ్డారు సంవత్సరం పాటు కష్టపడి అందరి భూములు కూడా ఆన్లైన్ చేపించి రైతుబంధు వేపియడం జరిగిందని అన్నారు. గ్రామంలోని మహిళలు కోరుతూ అభయాంజనేయ స్వామికి కిరీటం చేపియమన్నారు . తప్పకుండా రెండో వార్షికోత్సవంలోపు స్వామికి కెరీటాన్ని చేపిస్తా అని అన్నారు. గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి గ్రామపంచాయతీకి నూతన భవనం కావాలన్నారు తప్పకుండా సాంక్షన్ చేస్తానని, అభయాంజనేయ స్వామి దయతో గ్రామాన్ని వెంకటాపూర్ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి శాయశక్తులకు కృషి చేస్తానని అన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెలేటి రాధాకృష్ణ శర్మ, మాజీ ఎంపీపీ జప శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగం గౌడ్, ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, కోలా రమేష్ గౌడ్, ఎల్లంకి మైపాల్ రెడ్డి, వేముల వెంకటరెడ్డి ,కూతురు రాజిరెడ్డి, బద్దిపడగ కృష్ణారెడ్డి, గ్రామాల స్థానిక సర్పంచులు రేకుల పల్లి సంతోష్ రెడ్డి, సోమిరెడ్డి నరేష్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు , మాజీ ప్రజా ప్రతినిధులు బెదురు తిరుపతి, బిఆర్ఎస్ కార్యకర్తలు, ముదిరాజ్ సంఘం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎంపీడీవో కార్యాలయం సందేశించిన ఎస్సీ ఎస్టీ కమిషన చైర్మన్



తూప్రాన్ ఫిబ్రవరి 27 (జనం సాక్షి): మనోహరాబాద్ మండల అభివృద్ధి కార్యాలయం ను రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయ అధికారులు మండల పరిషత్ కార్యాలయ నూతన భవనాన్ని త్వరగా పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలని కోరారు. అదేవిదంగా కార్యదర్శుల సమస్యలు పరిష్కారం కు సహకారం అందించాలని బక్కి వెంకటయ్య ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్, ఎంపీవో శ్రీనివాస్ రెడ్డి, ఏపివో ఆదినారాయణ, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ మూర్తి,పంచాయతీ కార్యదర్శులు బండి రమేష్,రజిత, శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, విజయ్ భాస్కర్, కవిత, గీత తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి



–కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్, ఫిబ్రవరి 26(జనం సాక్షి): జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం. ఉజ్వల్ రెడ్డి నివాసంలో శుక్రవారం సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసారు. జహీరాబాద్ పట్టణం మాణిక్ ప్రభు వీధికి చెందిన భాను ప్రకాష్ కు యాభై వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధిని అందజేశారు. ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని, అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరుకై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,సెట్విన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి,. ఉజ్వల్ రెడ్డిలకు చెక్కులు పొందిన లబ్దిదారుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి. నర్సింహారెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, దశరథ్ రెడ్డి పాల్గొన్నారు.

# నూతన కౌన్సిలర్‌ను సన్మానించిన పద్మశాలి సంఘం



జహీరాబాద్, ఫిబ్రవరి27(జనం సాక్షి): ఇటీవల జరిగిన జహీరాబాద్ మునిసిపల్ ఎన్నికలలో విజయం సాధించిన పద్మశాలి కులానికి చెందిన దోమల స్వప్న ను స్థానిక పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్, కార్యవర్గం ఘనంగా సన్మానించింది. శుక్రవారం ఆ సంఘం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాంచందర్, ప్రభావతి, ఫండి వియ్యాలు, కరదాస్ మనోహర్, గడ్డం నామ్ దేవ్, పద్మ రమేశ్, కోశాధికారి రంగా అరుణ్ ( మునిసిపల్ కౌన్సిలర్ ), మేనేజర్ నీలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఇదివరకే పద్మశాలి కులానికి చెందిన కౌన్సిలర్ లు రంగా అరుణ్, అప్పం శ్రవణ్ ను సంఘం సన్మానించిన విషయం పాఠకులకు విదితమే.



## నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

**టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్**

మెదక్, ఫిబ్రవరి 27 (జనం సాక్షి): నాలుగో తరగతి ఉద్యోగుల అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తామని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ అన్నారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జలగం ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశంలో ప్రసంగించారు. అనంతరం జిల్లా కార్యదర్శి మినీకే రాజ్ కుమార్ తో కలిసి నాలుగో తరగతి ఉద్యోగులు రూపొందించిన క్యాలెండర్ను ఆవిష్కరించారు. నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి రిజ్వాన్ అలీ, సహాధ్యక్షులు పోచయ్య, కార్యవర్గ సభ్యులు ప్రసన్న, స్వప్న, ఝాన్సీ, ప్రతాప్, హైమద్, శకుంతల, టీఎన్జీవో నాయకులు అనురాధ, ఇక్బాల్ పాషా, పజాలుద్దీన్, రఘునాథరావు, లీల, శివాజీ, కిరణ్, రాధా, విష్ణువర్ధన్ రెడ్డి, సతీష్, సంతోష్, శ్రీకాంత్ తదితర ఉద్యోగులు ఉన్నారు.

## అభివృద్ధిలో మెదక్ జిల్లాను ముందంజలో ఉంచాలి

**వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27 (జనం సాక్షి): మెదక్ జిల్లాను అభివృద్ధి సంక్షేమ పథకాల్లో ముందంజలో ఉండాలని మంత్రి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తో తెలిపారు. హైదరాబాద్లోని మంత్రి నివాసంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను తప్పకుండా నెరవేర్చుతానని తెలిపారు.



# చేర్యాల రెవెన్యూ డివిజన్ లక్ష్యంగా తీర్మానాలు చేయండి

**చేర్యాల పట్టణ ప్రజలే పాలకవర్గానికి అధిష్టానం**

**నేను చేర్యాల గేటెడ్ కమ్యూనిటీకి ప్రధాన చౌకీదారుడిని**

**- జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆర్. పరమేశ్వర్**




చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 27 : చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడమే ఏకైక లక్ష్యంతో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గం తీర్మాణం చేసి ప్రభుత్వానికి అందజేయాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ సూచించారు. శుక్రవారం జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 9న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిపి 45మంది అభ్యర్థులు పోటీలో పాల్గొన్నారని, కేవలం 12 మందిని మాత్రమే కౌన్సిలర్లను పరిపాలన కోసం పంపించారన్నారు. ఆయా పార్టీలు బీఫాములు ఇచ్చినప్పటికీ 12 మందిని మాత్రమే ఆచితూచి ఏరి కోరి కౌన్సిలర్లుగా ఎన్నుకున్నారు.

కాబట్టి ప్రజలే మీకు అధిష్టానం అని భావించి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఆకాంక్షను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంత ప్రజల ఆశయం కోసమే పని చేయాలి తప్ప మీ పార్టీల ప్రయోజనం కోసమే, మీ నాయకుల మెప్పు కోసమో పనిచేయకూడదని సూచించారు. అందులో భాగంగానే ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష అయినటువంటి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం మొదటి కౌన్సిల్ సమావేశంలోనే తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని తెలిపారు. అలాగే చేర్యాల పట్టణానికి ల్యాండ్ మార్కు అయినటువంటి పట్టణం నడిబొడ్డున గతంలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ స్థలంలోనే మున్సిపల్ కార్యాలయాన్ని నిర్మించాలని, అంతేకాకుండా నిజాం ప్రభుత్వం నుండి ఉన్నటువంటి ఆస్పత్రిలో బస్తీ దవాఖాన గా మార్చి కొనసాగించాలన్నారు. గత పాలకవర్గంలో జరిగినటువంటి తప్పిదాలను సరిదిద్దే క్రమంలో ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారుల కుటుంబాలు చిన్న భిన్నం అయ్యారని, వారికి పునరావసం కల్పించడానికి షాపింగ్ కాంప్లెక్సలు నిర్మించాలని కోరారు. మేము ఎలాంటి జీతభత్యాలు కానీ గౌరవ వేతనాలు లేకుండా స్వయం ప్రకటిత చౌకీదర్‌నని అన్నారు. ఎలాంటి భేషాజాలకు అనుమానాలకు తావులేదని మా చివరి ఊపిరి ఉన్నంతవరకు చేర్యాల ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష కోసం ఆత్మగౌరవం కోసం పనిచేస్తానని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలతోటి సంబంధం ఉన్నటువంటి రాజకీయ పార్టీలు, నాయకులు ఈ ప్రాంతాన్ని విస్మరిస్తే ఎంతటి వారినైనా జేఏసీ ప్రశ్నిస్తుందని పేర్కొన్నారు. రేపటి రోజుల్లో జేఏసీని మరింత పటిష్ట పరిచి 2026 లోపు రెవెన్యూ డివిజన్ సాధించడం కోసం మడమ తిప్పని పోరాటం చేస్తున్నామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు జేఏసీలో భాగస్వాములై కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, తాడెం వెంకట స్వామి, సుందరగిరి భాస్కర్, ఈరి భూమయ్య, బోదాసు మైసయ్య, రామగళ్ల నరేష్, బెల్లపు నరేష్, ఉప్పల రాములు, గుండె ఉదయ్, పిల్లి చంద్రం, పోలోజు వెంకటాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# మిర్జాపూర్ (బి)సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన తనిఖీ బృందం

**కాయకల్ప కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి సేవలపై ఆర**



న్యాల్ కల్, ఫిబ్రవరి 27, (జనం సాక్షి) : కాయకల్ప కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లాలోని రామాయంపేట సామాజిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ఐదుగురు వైద్య సిబ్బంది శుక్రవారం ఉదయం న్యాల్ కల్ మండలం మిర్జాపూర్ (బి) సామాజిక ఆరోగ్య కేంద్రం (కమ్యూనిటీ హెల్త్ సెంటర్)ను పరిశీలించారు. రామాయంపేట సిహెచ్‌సీ పర్యవేక్షకుడు డాక్టర్ అంబాద్రి, వైద్య సిబ్బంది జయలక్ష్మి, సుష్మ, సుభాషిణి, కిషన్ లు ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, పారిశుద్యాన్ని పరిశీలించారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షకురాలు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ జోకేల్, సిబ్బంది, రోగుల వద్దకు వెళ్లి అందుతున్న ఆరోగ్య సేవలు, సౌకర్యాలు, ఆస్పత్రిలో కొనసాగుతున్న సేవలు, సౌకర్యాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. పరిశీలించిన వివరాలను జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు జిల్లా కలెక్టర్ కు నివేదికలను పంపనట్లు పరిశీలన బృందం తెలిపారు. ఆసుపత్రిలో కొనసాగుతున్న సేవలు, పారిశు ధ్యం పట్ల తనిఖీ బృందం సంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీ బృందం పరిశీలి స్తున్న సమయంలో తరచుగా విద్యుత్ సరఫరా అంతరాయం కలగడం, ఆసుపత్రిలో జనరేటర్ సౌకర్యం ఉన్న వినియోగానికి లేకపోవడం, ఇతర విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు లేకపోవడాన్ని తనిఖీ బృందం పరిశీలించారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు వైద్యాధికారులు సెలవుల్లో ఉన్నట్టు తెలుస్తోంది. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు ఆసుపత్రిని పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం అయ్యారు. వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

తాగునీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని,ఏవేని సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. నీటి సమస్యలు పునరావృతమవుతున్న గ్రామాలను ఎంపీడీవోలు స్వయంగా సందర్శించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని చెప్పారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద మెటీరియల్ కంపోనెంట్‌కు అనుగుణంగా గ్రామపంచాయతీల్లో లేబర్ వినియోగం పెరగాలని, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ సక్రమంగా అమలు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. చేపట్టిన పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్నారు. మంజూరైన అంగన్వాడి భవనాలను పాఠశాల ప్రాంగణంలో ఉండేలా మార్కింగ్ చేసి గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. స్కూల్ టాయిలెట్లు, అంగన్వాడి, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల కాంపౌండ్ వాల్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరులు అందేలా




చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న ఇళ్ల గ్రౌండింగ్, నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అవసరమైతే ఎస్‌హెచ్‌జీ గ్రూపుల ద్వారా రుణ సౌకర్యం కల్పించాలని, చెల్లింపుల సమస్యలు ఉంటే వివరాలు సమర్పించాలని సూచించారు. టూ బిహెచ్కే గృహాల కోసం ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎల్-2 బెనిఫిషియరీల జాబితాను సేకరించి సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో జానకి రెడ్డి, డీఆర్డీఓ జ్యోతి, హౌసింగ్ పీడీ చలపతిరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు, హౌసింగ్ ఏఈలు, ఎంపీఓలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# నిరు పేదలకు ఇల్లు కట్టేయడమే ప్రభుత్వ లక్ష్యం

**– నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి**



వెల్దుర్తి ఫిబ్రవరి 27 జనం సాక్షి ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు శుక్రవారం మాసాయిపేట మండలంలోని హకీంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఇల్లు లేకుండా ఏ ఒక్క కుటుంబం ఉండకూడదు అని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ పథకం ద్వారా ఐదు లక్షలు మంజూరు చేస్తుందన్నారు. ఇల్లులేని నిరుపేద కుటుంబీకులు ప్రభుత్వ ఇల్లు మంజూరు కావడంతో ఆ కుటుంబ సభ్యులు ఎనలేని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఎక్కడలేని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట సర్పంచ్ కృష్ణారెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బ్యాటరీల చోరీ నిందితుల అరెస్టు

**హద్నూర్ ఎస్సై సుజిత్**




న్యాల్ కల్, ఫిబ్రవరి 27, (జనం సాక్షి) : దాదాపు రూ:35000 వేల విలువగల ఏడు విద్యుత్ బ్యాటరీలను చోరీకి పాల్పడి పరారైన ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు హద్నూర్ ఎస్సై సుజిత్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న రాత్రి మండలంలోని మీర్జాపూర్ (బి) గ్రామ శివారులోని విద్యుత్ ఉపకేంద్రంలో నిలువ ఉంచిన 7 విద్యుత్ బ్యాటరీలను గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి పరారయ్యారు. చోరీ సంఘటన తెలుసుకున్న మండల విద్యుత్ అధికారి అర్జున్ రావ్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన స్థానిక పోలీసులు.. ఈ నెల 26న ఎస్సై సుజిత్, సిబ్బంది రాజశేఖర్, సాయికిరణ్‌లు మండలంలోని జహీరాబాద్ – బీదర్ రోడ్డు, గంగువార్ ప్రధాన కూడలి వద్ద పలు వాహనాలను తనిఖీ చేస్తుండగా.. ఆటోలో ఉన్న ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి యత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు పారిపోతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. చోరీకి పాల్పడ్డది తామేనని ఒప్పుకోవడంతో కేసు నమోదు చేశారు. ఏడు బ్యాటరీల విలువ దాదాపు రూ:35000 మేరకు ఉంటుందని ఎస్ఐ తెలిపారు.

# అభివృద్ధి రేటులో మెదక్ జిల్లా దూసుకుపోతుంది

**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

మెదక్, ఫిబ్రవరి 27 (జనం సాక్షి):

అభివృద్ధి రేటులో మెదక్ జిల్లా దూసుకు పోతుందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించుకున్న రుణ లక్ష్యాలను చేరుకోవడంలో బ్యాంకర్లు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు. 9 నెలల కాలంలోనే (ఏప్రిల్ 2025 నుండి డిసెంబర్ 2025) రూపాయలు 4611 కోట్ల రూపాయలు వివిధ రంగాలకు వివిధ రంగాలకు మంజూరు చేయడం మంజూరు చేయడం గమనర్హం అని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ఆర్బిఐ ప్రతినిధి లక్ష్మీశ్రావ్య, ఎల్‌డిఎం బాపూజీ, నాబార్డ్ డీడీఎం కృష్ణ చైతన్య, వివిధ బ్యాంకులో ఏజీఎంలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే జిఎంఆర్

అమీన్పూర్, ఫిబ్రవరి 27, (జనం సాక్షి)
అమీన్పూర్ డివిజన్ పరిధిలోని మస్జిద్ ఏ అమీనా అలంగీర్ మసీదులో సీనియర్ నాయకులు ఆసిఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఇఫ్తార్ విందులు ప్రతీకలని అన్నారు. హాజరైన మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు గాలి గిరి, కృష్ణ, గోపాల్, చంద్రశేఖర్, తలారి రాములు, మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



పెద్ద శంకరంపేట ఫిబ్రవరి 27 (జనం సాక్షి)
శంకరంపేట్ (A) మండలం మల్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బూత్కూరి రాములు భార్య అనుసుజ, గొట్టిముక్కల గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ తలారి సుశీల, బద్దారం గ్రామానికి చెందిన ఎర్ర లక్ష్మయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ సర్పంచ్లు సత్యనారాయణ, సూర్య ప్రకాష్, విఠల్ గౌడ్,భూత్కూరి సుభాష్, మాణిక్ రెడ్డి, సంగయ్య, జయంత్,పోచయ్య, మల్లేష్, మన్నే ముత్యం తదితరులు ఉన్నారు.

## 'ప్రోటోకాల్ ఉల్లంఘించిన మున్సిపల్ అధికారులు'

### ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 27 : చేర్యాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మున్సిపల్ పాలకవర్గం పదవి భాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘించారు. మున్సిపల్ చైర్మెన్,వైస్ చైర్మన్ సహా కౌన్సిలర్ల పదివి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ఏర్పాటు




చేసిన ఫ్లెక్సీలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో లేకపోవడం స్థానికంగా చర్చనీయాశంగా మారింది. దీంతో అప్రమత్తమైన మున్సిపల్ అధికారులు పాలకవర్గం పదవి భాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి కొద్ది నిమిషాల ముందే ఫ్లెక్సీని తొలగించారు.కాగా స్వయంగా మున్సిపల్ కమీషనర్ పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో సీఎం ఫోటో లేకపోవడం ప్రోటోకాల్ ఉల్లంఘనగా భావిస్తూ పలువురు మున్సిపల్ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ప్రోటోకాల్ ఉల్లంఘించిన మున్సిపల్ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కాంగ్రెస్ నాయకులు, పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

## ముత్తంగిలో రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్..

### మైనార్టీ నాయకులు అబేద్ ఆధ్వర్యంలో నిర్వహణ



పటాన్చెరు ఫిబ్రవరి 27 (జనంసాక్షి)
ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే రంజాన్ పవిత్రం మాసం సందర్భంగా నిరుపేదలకు బట్టలు, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని రామరాజునగర్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబేద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ ఉపేందర్, మెరాజ్ ఖాన్, రామకృష్ణ, రవి, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, విలువలను మరువకూడదు

### గీతం ఫెస్ట్‌లో ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను



పటాన్చెరు ఫిబ్రవరి 27 (జనంసాక్షి)
మనం ఏ ప్రాంతం, కులం, భాష ఏదైనా, ముందుగా మనమంతా భారతీయులమని, అది నేటి యువత గుర్తెరిగి మసలుకోవాలని ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను హితబోధ చేశారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న వార్షిక వేడుక ప్రమాణ-2026 ప్రారంభోత్సవంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారతీయులుగా మనమంతా గర్వించాలని, ప్రపంచానికే దారిచూపిన, దిశా-నిర్ధేశనం చేసిన దేశం మనదన్నారు. రాళ్ళను నీటిపై తేలేలా చేసినా, నీటితో దీపాలు వెలిగించినా, రాళ్ళలో నుంచి రాగాన్ని పలికించినా.. అది భారతీయులకే సాధ్యమని చెప్పారు. మన విశ్వగురువుగా ఎదుగుతున్నామంటే, దానికి కారణం మన సంస్కృతి, ధర్మమని ఆయన పేర్కొన్నారు. ఆధునిక పోకడలు ఆకర్షిస్తున్నా, మన ఆలోచనా ధోరణి మారకూడదని, మన సంస్కృతి, విలువలను మరువకూడదని విద్యార్థులకు బోయపాటి హితవు పలికారు. తల్లిదండ్రులు, గురువులను మరవొద్దని, నమ్ముకున్న ఆశయాన్ని వదలొద్దని, అవరోధాలు ఎదురైనా ముందడుగే వేయాలని, వైఫల్యాలకు వెరవొద్దని సూచించారు. అప్పుడే మంచి భవిష్యత్తు సాధ్యపడుతుందని చెప్పారు. చదువు వల్ల సంస్కారం అలవడాలని, అహంకారం, ఒత్తిడి, లేదా మాదక ద్రవ్యాలైన డ్రగ్స్ వంటి దురలవాట్లు కాదని స్పష్టీకరించారు. సామాజిక మాధ్యమం ఎంతవరకు వాడాలనే దానిపై ప్రతి విద్యార్థికీ ఓ అవగాహన ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు, ప్రముఖ నేపథ్య గాయని గీతామాధురి పాటల కచేరీ, విద్యార్థులను అలరిస్తున్నాయి.

## ఆత్మకూరు ఆటో .. ద్విచక్ర వాహనం ఢీ

### వేడుకలకు వెళ్తూ .. శాశ్వత నిద్రలోకి

పాపన్నపేట, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :
ఆటో ద్విచక్ర వాహనం ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన శుక్రవారం వెలుగు లోకి వచ్చింది.గ్రామస్థులు,కుటుంబీకులు ,పోలీసులు తెలిపిన వివరాలు..గురువారం రామతీర్థం గ్రామానికి చెందిన కుర్మ సాయిలు(58)గ్రామంలో పలు వేడుకల్లో పాల్గొని పాపన్నపేటకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా నాగిరెడ్డిపేట మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన ఆటో పాపన్నపేట నుండి స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో ఈ రెండు వాహనాలు ఢీకొని ప్రమాదం జరిగింది.కింద పడి గాయలైన సాయిలుకు ఆటో చోదకుడు రాత్రి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అతడికి చికిత్స చేయించి ఇంటికి తీసుకువెళ్ళారు.శుక్రవారం ఉదయం సాయిలు నిద్ర లేవలేదు.శాశ్వత నిద్రలోకి వెళ్లి మృతి చెందినట్లు గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్తుల సహకారంతో పాపన్నపేట పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.



## మున్సిపల్ పాలకవర్గం పదవి బాధ్యతలు స్వీకరణ

### కార్యక్రమానికి కాంగ్రెస్ కౌన్సిలర్ల గైర్హాజరు



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 27 : ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన చేర్యాల మున్సిపల్ పాలకవర్గం శుక్రవారం పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన మున్సిపల్ చైర్ పర్సన్ ముస్త్యాల అరుణ,వైస్ చైర్ పర్సన్ మేడిశెట్టి ఉమ, కౌన్సిలర్లు కమలాపురం గీతాంజలి, నిమ్మ సుప్రజ, ముస్త్యాల అరుణ,బూదరి సురేష్, వీరబత్తిని సదానందం, మేడిశెట్టి ఉమ, ఎజాజ్ హమ్మద్ రిజిస్టర్‌లో సంతకాలు చేసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన చైర్ పర్సన్ తో పాటు కౌన్సిలర్లకు శాలువాలు కప్పి పుష్ప గుచ్ఛాలు అందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల పదవి కాలం విజయవంతంగా కొనసాగిస్తూ చేర్యాల పట్టణ ప్రజల సమస్యలు పరిష్కరించడం తోపాటు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పట్టణంలో మొత్తం12 వార్డులలో బీఆర్ఎస్ పార్టీ కి ఏడుగురు, కాంగ్రెస్ పార్టీకి ఐదుగురు కౌన్సిలర్లు గెలుపొందారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు పదవి బాధ్యతలు చేపట్టగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గైరాజరయ్యారు.

## రాయితీపై మహిళా రైతుకు మినీ ట్రాక్టర్ అందజేత



న్యాల్ కల్, ఫిబ్రవరి 27, (జనం సాక్షి) : మండలంలోని మామిడిగి గ్రామానికి చెందిన మహిళ రైతు చింతల్ సవితా రెడ్డికి 50 శాతం రాయితీపై మినీ ట్రాక్టర్ ను అందజేశారు. జహీరాబాద్ పట్టణంలోని మహీంద్రా షోరూంలో శుక్రవారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో.. 2025 -26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ:5లక్షల విలువచేసే మినీ ట్రాక్టర్ ను రూ: 2.45 మేరకు అందజేశారు. కార్యక్రమంలో మండల ఉద్యానవన శాఖాధికారి పండరి, విజయ్, రైతులు జగన్నాథ్ రెడ్డి, గణపతి, తుక్కారెడ్డి, రాజు, సుందర్, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌తో ఐజ మున్సిపాలిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఐజ జనంసాక్షి : తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఆలంపూర్ నియోజకవర్గంలో విజయం సాధించిన కౌన్సిలర్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు తదితర ముఖ్య నేతలు పాల్గొననున్నారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్‌పైనే ఉందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని ఆయన విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, పల్లె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.

నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు.

రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# అయోడైజ్డ్ ఉప్పుతో శారీరక మానసిక ఆరోగ్యం : డాక్టర్ జి .నాగేశ్వరి



తెలకపల్లి, ఫిబ్రవరి 27, (జనం సాక్షి):శారీరక మానసిక ఆరోగ్యం కోసం అయోడైజ్డ్ ఉప్పు వాడాలని బొప్పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ జి.నాగేశ్వరీ సూచించారు.శుక్రవారం మండల పరిధిలోని ఆలేరు పాఠశాల లో ఆరు నుంచి పన్నెండు సంవత్సరాల లోపు పిల్లలకు సాల్ట్ పరీక్షలు నిర్వహించారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అయోడైజ్డ్ ఉప్పు వల్ల పిల్లో సరైన పెరుగుదల చురుకుదనం ఉత్సాహం మంచి జ్ఞాపకశక్తి సంగ్రహణ శక్తి పెరుగుదల చదువుల్లో వయస్సుకు దగ్గ ప్రతిభను చూపడం లాంటి ఎన్నో రకాల లాభాలు ఉన్నాయని తెలిపారు . అయోడైజ్డ్ ఉప్పు వాడకపోవడం వల్ల గర్భం స్రావం తల్లి గర్భం లోనే మృతి చెంది శిశువు జన్మించడం గొంతు వాపు పిల్లలు అతితక్కువ బరువు తో శిశు జననం.మరుగుజ్జుతనం చెవి మూగ బుద్ధి మాన్యత చదువుల్లో వయస్సు తగ్గ ప్రతిభ కనబర్చక పోవడం తదితర అపార్థాలు ఉంటాయని ప్రతి ఒక్కరూ అయోడైజ్డ్ ఉప్పు వాడాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేశ్వరీ తో పాటు ఎం పి హెచ్ ఇ ఓ రవీందర్ రెడ్డి. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నరహరి.బాలయ్య .ఏఎన్ఎం నిరంజనమ్మ రెండో ఏఎన్ఎం లింగమ్మ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 3న హోలీ పండుగ

## పేట విశ్వహిందూ పరిషత్ ప్రకటన

నారాయణపేట పిబ్రవరి27 (జనం సాక్షి): హోలీ పండుగను మార్చి 3 న జరుపుకోవాలని... ముందు రోజు రాత్రి కామ దహనం నిర్వహించాలని నారాయణపేట విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, అధ్యక్షుడు మురళి బట్టడ్ విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి ప్రవీణ్ కడదాస్ లు ప్రకటనలో తెలిపారు. మార్చి 3 న మధ్యాహ్నం వరకు హోలీ వేడుకలను పూర్తి చేసుకోవాలన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా వేడుకలను జరుపుకోవాలన్నారు. హోలీ పండుగ రోజున మధ్యాహ్నం మా 3-20 గంటల నుంచి రాత్రి 6-47 గంటల వరకు గ్రహణం ఉంటుందని కాబట్టి గర్భిణీ లు జాగ్రత్త నియమాలు పాటించాలన్నారు.

# బాధ్యతలు చేపట్టిన పేట అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి




నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27(జనం సాక్షి):నారాయణ పేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా ఫణిందర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఛాంబర్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ శీను, ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు ఆయనకు కలెక్టరేట్ ఏవో శ్రీధర్ పూల బొక్కే ఇచ్చి స్వాగతం పలికారు.

## పట్టాదారు పాసు బుక్కు లేకుండా రైతులకు రుణాలు ఇవ్వాలి

- లీడ్ బ్యాంక్ మేనేజర్ కు వినతిపత్రం
- నాగపూర్ మాజీ ఎంపీటీసీ శ్రీశైలం యాదవ్

రేవల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)

రైతులకు కావాల్సిన రుణాలను పట్టాదారు పాసుబుక్కు లేకుండా రైతు రుణాలు ఇవ్వాలని లీడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ వనపర్తి శివ కుమార్ కు నాగపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ శ్రీశైలం యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయం నుండి రావాల్సిన పాసు పుస్తకాలు సకాలంలో రానందున రైతులు తమ పంటకు పెట్టుబడి పెట్టుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. కావున అధికారులు ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు బ్యాంకులో ఎలాంటి షరతులు ఇబ్బందులు లేకుండా రైతులకు సకాలంలో పంట రుణాలు ఇవ్వాలని అన్నారు.



## మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది

మహబూబ్ నగర్ అర్బన్ ఫిబ్రవరి 27(జనం సాక్షి):మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే లిశయెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నాబార్డ్ ఆర్థిక సహకారంతో, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ నగరంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన నిఇందిరా మహిళా శక్తి గ్రామ దుకాణం" ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు స్వయంగా తయారు చేసిన పల్లె ఉత్పత్తులు, ఆహార పదార్థాలు, హస్తకళా వస్తువులకు మార్కెట్ వేదిక కల్పించడం ద్వారా వారి ఆర్థిక స్థితి మరింత బలోపేతం అవుతుందని అన్నారు. అని ఆయన స్పష్టం చేశారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే కాకుండా, సమాజంలో గౌరవ స్థానాన్ని సంపాదించుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. నిమహిళా శక్తి ఉ రాష్ట్ర శక్తి" అనే నినాదంతో ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైత్రి యాదయ్య, మహిళా సంఘాల సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



మల్దకల్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి)స్థానిక పి.యం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గా గౌళ్ళ మనోహర్,జిల్లా విద్యాశాఖ అధికారిగా కే సమిత,మండల విద్యాధికారిగా కె.సంధ్య, ప్రధానోపాధ్యాయులుగా కె. మంజుల,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా వైష్ణవి, జ్యోతి,రాజ్ కుమార్, అఖిల్, వాట్సన్,విశ్వనాథ్,నరేష్, ట్రోఫిమ్, సింధు,మంజుల, శ్వేత, నిరీక్షణ,గంగోత్రి, నూతన,చిన్నారి,శిరీష, హర్షిత,గాయత్రి,సంధ్య,కీర్తి, జ్యోత్స్న,స్వాతి,అంజలి, చార్లెస్,వీరాంజనేయులు, నరేంద్ర,గ్రేసీ,నందిని,సుకన్య, లోకేష్,ప్రియాంక,ఇందు, స్వాతి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సురేష్ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ ప్రపంచంలో గల అన్ని వృత్తులయందు ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనది, పవిత్రమైనది అని తెలిపారు.ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను అభినందించారు.

# బాలికల వసతి గృహంలో బాలికలకు ఆరోగ్య పరీక్షలు

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో వసతి గృహ సంక్షేమాధికారి రాధ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం నాడు వైద్య శిబిరం నిర్వహించారు.పెద్ద ముద్దునూరు వైద్యాధికారి డాక్టర్ వాణి విద్యార్థులను పరీక్షించారు. విద్యార్థులను పరీక్షించి,అవసరమైన వారికి మందులు అందించారు. విద్యార్థులకు ఆరోగ్యపరమైన సూచనలు చేసి, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ శిబిరంలో మహిళాఆరోగ్య కార్యకర్త జి.జే.కవిత, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ సాయిశ్రీ, ఆశ కార్యకర్తలు ఖంరున్నిసా, మానస, మహేశ్వరి, భాగ్యమ్మ, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.



# మేజిక్ బస్ ఇండియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఘన విజయం

గద్వాల టౌన్ ఫిబ్రవరి 27 జనంసాక్షి : మేజిక్ బస్ ఇండియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహాయ సహకారంతో ప్రియదర్శిని గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్స్ నిర్వహించిన మెగా జాబ్ మేళా ఘన విజయంగా నిలిచింది. శుక్రవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించిన ఈ జాబ్ డ్రైవ్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ జాబ్ మేళాలో మొత్తం 140 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించగా వీరిలో 40 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు అందజే యడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కెరీర్‌లో ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా సిపిడిసి మెంబర్ సాయిశ్యామ్ రెడ్డి మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం సమాజాభివృద్ధికి ముఖ్యమని తెలిపారు. మేజిక్ బస్ ఇండియన్ ఫౌండేషన్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు ఇస్మాయిల్, ఫయాజ్ కంపెనీలతో సమన్వయం చేసి ఇంటర్వ్యూల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. క్యారియర్ గైడెన్స్ ఒ ప్లేస్‌మెంట్ సెల్ కన్వీనర్ ఎం.సమత సమగ్ర సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సహకారంతో ఈ జాబ్ మేళా సాఫీగా జరిగింది. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కళాశాల ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.



## ప్రభుత్వ టీచర్ల ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న విద్యా కమిషన్

**ఉపాధ్యాయుల సమస్య లు ప్రస్తావించని కమిషన్ కు టీచర్ల జీతాల సంగతి ఎందుకు..?**

**పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్ రెడ్డి**

నారాయణపేట ఫిబ్రవరి 27(జనం సాక్షి):
తెలంగాణ విద్యా కమిషన్ ముఖ్యమంత్రికి సమర్పించిన నివేదికలో కమిషన్ పరిధిలో లేని ఉపాధ్యాయుల జీతాల గురించి ప్రస్తావించడం విడ్డూరమని,ఉపాధ్యాయులకు రెండు మూడు సంవత్సరా లుగా పెండింగ్ బిల్లులు రావ డంలేదని ఉపాధ్యాయుల సమస్యలు ప్రస్తా వించని కమిషన్ జీతాల గురించి ప్రస్తావించడంఉపాధ్యాయుల ప్రతిష్టకు భంగం కలిగించడ మేనని నారాయణపేట జిల్లా పిఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. వెంకట్ రెడ్డి ఒక ప్రకటన లో పేర్కొ న్నారు.పేదవాళ్లను ప్రభుత్వ విద్యకు దూరం చేసే చాలా విషయాలు ఈ నివేదిక లో ఉన్నాయని సమగ్రమైన అధ్య యనం చేయకుండా మండ లానికి రెండు మూడు స్కూళ్లు మాత్రమే ఉండాలని పేర్కొనడం శోచనీయమని అన్నారు. ఉపాధ్యాయుల అర్హతల విష యంలో కూడా సాంకేతిక సంస్థలు ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకో కుండా ఇష్టం వచ్చిన సిఫారసులు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను కుదించడం పేదవాళ్లకు ప్రభు త్వ విద్యను దూరం చేయడ మేనని, వందల మంది విద్యార్థులను ఒకే చోట ఉంచడం వలన మధ్యాహ్న భోజనం, టాయిలెట్స్ వినియోగంలో పారిశుద్ధ్య సమస్యలు, విద్యార్థులపై ఏకాగ్రత ఉంచ డం మొదలగు సమస్యలు ఏర్పడతాయని అన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి విద్యా కమిషన్ సిఫారసుల ను పునః సమీక్షించాలని పి ఆర్ టి యు నాయకులు ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు మౌలిక నైపుణ్యాలపై అవగాహన

అడ్డాకుల ఫిబ్రవరి 27 (జనం సాక్షి) : మౌలిక, అధ్యయన, పరిశోధనా మరియు శిక్షణ సంస్థ (ఎస్‌సిఈఆర్‌టి) విద్యా రంగానికి సంబంధించిన తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అడ్డాకుల మండలం గుడిబండ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజుల నుండి ఫీల్డ్ ఇన్విజిలేటర్ కె శ్రీనిధి డైట్ చే రెండవ తరగతి విద్యార్థులకు తెలుగు, ఆంగ్లము, గణితము వంటి మౌలిక నైపుణ్యాలను నేర్పించారు. శుక్రవారం ఎంఈఓ వి ప్రకాష్ పాఠశాలను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ ముఖ్య ఉద్దేశం 3వ తరగతి ముగిసే సరికి ప్రతి విద్యార్థి సరళంగా చదవగలగాలి, చదివినది అర్థం చేసుకోవాలి, ప్రాథమిక గణితం (కూడిక, తీసివేత వంటి లెక్కలు) చేయగలగాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివ కుమార్, సి ఆర్ పి చెన్నయ్య, రెండవ తరగతి ఉపాధ్యాయురాలు జి.మంజుల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





## నాగర్ కర్నూల్ జిల్లా చెంచుల కోసం మంజూరైన ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కీలక ఆదేశాలు**

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి):
నాగర్ కర్నూల్ చెంచు పెంటల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆర్‌డీటీతో ఎంవోయూ, చెంచుల కోసం మంజూరైన ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని సూచన, ఆర్థిక ఇబ్బందులతో స్వయంగా ఇళ్లు నిర్మించుకోలేని చెంచులకు సాయం ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున నిర్మాణ వ్యయం. చెల్లింపులు లబ్ధిదారులకు కాకుండా ఐటీడీఏ ద్వారా నిర్మాణ సంస్థకు ఐదు జిల్లాల్లో మొత్తం 1488 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు. నాగర్ కర్నూల్ జిల్లాలో 536 ఇళ్లకు ఆమోదం, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మాణాలు పూర్తి చేయాలి, ఐటీడీఏ పరిధిలో 2156 చెంచు పెంట్లలో సమగ్ర సర్వే ఆదేశించారు. 42 అంశాల ఆధారంగా ఇంటింటి సర్వే నిర్వహణ. ఆధార్, రేషన్ కార్డు, జన్ మన్ కార్డ్, ఆయుష్మాన్ భారత్, కిసాన్ కార్డ్ లబ్ధి అందేలా చర్యలు, నెలరోజుల్లో సర్వే పూర్తి చేసి ప్రభుత్వ సైట్‌లో అప్లోడ్ చేయాలి. కలెక్టరేట్‌లో ఐటీడీఏ, గృహ నిర్మాణ శాఖ, ఆర్‌డీటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం చెంచు ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించడమే లక్ష్యం అని అన్నారు.

## గౌరవాన్ని పెంపొందించుకునేలా పాలన ఉండాలి

పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ లోటుపాట్లు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. పన్నులు, ఇతర స్థానిక వనరుల ద్వారా సమకూరే ఆదాయ వనరులపై దృష్టిని కేంద్రీకరించాలని, ఆదాయం సమకూరితే ప్రజోపయోగ పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చుకోవచ్చని అన్నారు. వినూత్న ఆలోచనలతో పల్లెల ప్రగతికి పాటుపడుతూ మంచి గుర్తింపు పొందాలని కలెక్టర్ తెలిపారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచుల పై ఉందని కలెక్టర్ సూచించారు. 3 విడతలో అచ్చంపేట, ఉప్పునుంతల, బల్మూర్, లింగాల, అమ్రాబాద్, పదర మండలాలకు చెందిన 137 మంది నూతన సర్పంచ్‌లకు ఐదు రోజులపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, డి.ఎల్.పి.ఓలు, ఎంపీడీవోలు, నూతన సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మేయర్, డిప్యూటీ మేయర్‌ల పదవీ బాధ్యతల స్వీకరణ మహోత్సవం

మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 27 (జనం సాక్షి): మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థలో మేయర్, డిప్యూటీ మేయర్‌ల పదవీ బాధ్యతల స్వీకరణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువజన క్రీడలు మరియు పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ , నిప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, వారికి భయంతో సేవ చేయడం నేర్చుకున్నా. అందుకే నేడు ప్రజల ఆశీర్వాదంతో మంత్రి స్థాయికి ఎదగగలిగాను" అని అన్నారు. వార్డు మెంబర్ స్థాయి నుంచి రాష్ట్ర మంత్రిగా ఎదగడం ప్రజలకు నమ్మకంగా చేసిన సేవల ఫలితమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కలిసి మేయర్ లిగుమాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ లిమారేపల్లి సురేందర్ రెడ్డి ఘనంగా సన్మానించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహబూబ్‌నగర్‌తో తనకు విడదీయరాని బంధం ఉందన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి రూపంలో మహబూబ్‌నగర్‌కు దూరదృష్టి గల నాయకత్వం లభించిందని మంత్రి ప్రశంసించారు. వారి నాయకత్వంలో మహబూబ్‌నగర్ అన్ని రంగాల్లో వేగంగా సమగ్రమైన అభివృద్ధి జరుగుతుందని కితాబిచ్చారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధినాయకులు లిరాహుల్ గాంధీలి సూచనలతో , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా మాత్రమే సామాజిక న్యాయం అమలవుతోంది అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగినప్పటికీ, ఎక్కడా జరగని విధంగా మహబూబ్‌నగర్‌లో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు ఏకగ్రీవంగా కావడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఇది మహబూబ్‌నగర్ ప్రజల ఔన్నత్యానికి నిదర్శనమని అన్నారు. అన్ని కులాలు, మతాలు, వర్గాలు, రాజకీయ పక్షాలు ఒకే వేదికపై చేరి నగరాభివృద్ధి కోసం ఏకాభిప్రాయంతో ముందుకు రావడం మహత్తర ఘట్టమని చెప్పారు. మహబూబ్‌నగర్ అభివృద్ధే మన లక్ష్యం, మన ధ్యేయంగా, వేల కోట్ల రూపాయల నిధులు నగరానికి తీసుకువచ్చామని, వందల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరిగాయని వివరించారు. ముఖ్యమంత్రి స్వహస్తాలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కోసం, తాగునీటి శాశ్వత పరిష్కారం కోసం శంకుస్థాపన జరిగినట్లు చెప్పారు. రాజకీయ భేదాలు పక్కన పెట్టి, విమర్శలకు తావు ఇవ్వకుండా, నిర్విరామంగా కృషి చేస్తే మహబూబ్‌నగర్ తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ కార్పొరేషన్‌గా నిలుస్తుందని ఎమ్మెల్యే గారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ఐఎన్టీయుసి రాములు యాదవ్, అజ్మత్ అలి, సాయిబాబా, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి, కార్పోరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను గాలికి వదిలేసింది

### రైతుబంధు లేక, ఎరువుల అందక , రైతులు గోసపడతా ఉన్నారు

### పెద్దమ్మతల్లి ,అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది

### మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



**నంగునూరు ఫిబ్రవరి 27 (జనం సాక్షి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను గాలికి వదిలేసిందని, రైతులకు కెసిఆర్ ప్రభుత్వం ప్రారంభించిన పెట్టుబడి సాయం రైతుబంధు రాక, ఎరువు బస్తాలు , యూరియా సకాలంలో అందక రైతులు నానా అవస్థలు పడతా ఉన్నారని , పెద్దమ్మతల్లి దయతో, అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో మళ్ళీ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మంచి రోజులు వస్తాయని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. శుక్రవారం రోజు మండల పరిధిలోని మైసంపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న పెద్దమ్మతల్లి తృతీయ వార్షికోత్సవంలో, అభయాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మైసంపల్లి గ్రామం అంటే తనకు ఎంతో ఇష్టమని గ్రామాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేయడం జరిగిందని పెద్దమ్మ తల్లి గుడికి 10 లక్షలు రూపాయలు ఇవ్వడం జరిగింది, లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ కు 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది . నూతన గ్రామపంచాయతీ భవన నిర్మించుకోవడం జరిగింది , గ్రామంలో 100% సిసి రోడ్లు కంప్లీట్ చేయడం జరిగిందని పేదలకు , 32 డబుల్ బెడ్రూం ఇల్లు కట్టి ఇవ్వడం జరిగింది అని కాలేశ్వరం జలాలతో గ్రామంలో మంచి పంటలు పండుతున్నాయని భవిష్యత్తులో సమగ్ర గ్రామ అభివృద్ధికి శక్తివంచను లేకుండా కృషి చేస్తానన్నారు. అనంతరం వెంకటాపూర్ గ్రామంలో జరుగుతున్న అభయాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి , అర్చకులు హరీష్ రావు నీ వేదమంత్రాలతో ఆశీర్వదించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో హరీష్ రావు మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామం రైతులు జిల్లాలోని ఆదర్శవంతమైన రైతులని కష్టపడి పని చేస్తారని , గతంలో గ్రామంలో 500 ఎకరాల రైతుల భూములు మురంబాద్ గ్రామ పరిధిలో ఉండి ఆన్లైన్ కాకపోవడంతో రైతుబంధు రాక చాలా ఇబ్బంది పడ్డారు సంవత్సరం పాటు కష్టపడి అందరి భూములు కూడా ఆన్లైన్ చేపించి రైతుబంధు వేపియడం జరిగిందని అన్నారు. గ్రామంలోని మహిళలు కోరుతూ అభయాంజనేయ స్వామికి కిరీటం చేపియమన్నారు . తప్పకుండా రెండో వార్షికోత్సవంలోపు స్వామికి కెరీటాన్ని చేపిస్తా అని అన్నారు . గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి గ్రామపంచాయతీకి నూతన భవనం కావాలన్నారు తప్పకుండా సాంక్షన్ చేస్తానని , అభయాంజనేయ స్వామి దయతో గ్రామాన్ని వెంకటాపూర్ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి శాయశక్తులకు కృషి చేస్తానని , అన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెలేటి రాధాకృష్ణ శర్మ , మాజీ ఎంపీపీ జప శ్రీకాంత్ రెడ్డి , బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగం గౌడ్, ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య ,కోలా రమేష్ గౌడ్ , ఎల్లంకి మైపాల్ రెడ్డి, వేముల వెంకటరెడ్డి ,కూతురు రాజిరెడ్డి, బద్దిపడగ కృష్ణారెడ్డి, గ్రామాల స్థానిక సర్పంచులు రేకుల పల్లి సంతోష్ రెడ్డి, సోమిరెడ్డి నరేష్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు , మాజీ ప్రజా ప్రతినిధులు బెదురు తిరుపతి, బిఆర్ఎస్ కార్యకర్తలు, ముదిరాజ్ సంఘం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మనూరు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా బీర్ దార్ దత్తు



**నారాయణఖేడ్ (జనంసాక్షి) :** మనూరు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా బిరాధర్ దత్తు ఏకగ్రీవ ఎన్నికయ్యారు. నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని మనూరు మండలంలో సర్పంచ్ ఫోరం నూతన కమిటీని శుక్రవారం మండలంలోని సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో పరస్పర చర్చలు, ఏకాభిప్రాయంతో ఫోరం అధ్యక్షులుగా బిరాధర్ దత్తును, ఉపాధ్యక్షులుగా ఎంబడి సంగారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బిరాధర్ దత్తు మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాల అభివృద్ధి పనుల్లో ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ఫోరం వేదికగా పనిచేస్తామని పేర్కొన్నారు. సర్పంచుల హక్కుల పరిరక్షణ, గ్రామస్థాయి నిధుల సమర్థ వినియోగం, పారదర్శక పరిపాలన కోసం సమిష్టిగా ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు. ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఎంబడి సంగారెడ్డి మాట్లాడుతూ, మండలంలోని అన్ని సర్పంచులను సమన్వయం చేసి గ్రామాభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి కృషి చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, రహదారుల నిర్మాణం, విద్యా మరియు ఆరోగ్య రంగాల్లో మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న సర్పంచులు మాట్లాడుతూ, కొత్త కమిటీపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం దృష్ట్యా ఫోరం చురుకుగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ బాధ్యత గల ప్రతిపక్ష నేత

### టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 27 (జనం సాక్షి) :** రాహుల్ గాంధీ బాధ్యత గల ప్రతిపక్ష నేతగా దేశ ప్రజల సంక్షేమం కోసం విలువైన పార్లమెంట్ సాక్షిగా సలహాలు ఇస్తున్నారు రాహుల్ గాంధీ సలహాలు ప్రధాని మోడీ వింటున్నారు.కానీ అమలు చేయడం లేదు అని టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం ఢిల్లీలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరోనా, ఢిల్లీ పొల్యూషన్ విషయం లో రాహుల్ గాంధీ సూచనలను ప్రధాని మోడీ లెక్కచేయలేదు అన్నారు. దేశంలో కరోనా రావడానికి ముందే రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని అలెర్ట్ చేశాడు విదేశాల నుండి ఇండియా వచ్చే వారి పై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి మోడీ రాహుల్ గాంధీ సూచనలు విన్నాడు.. కానీ అమలు చేయలేదు. తర్వాత ఏమైందో మనం అంతా చూశాం. రెండేళ్ల పాటు దేశం మొత్తం కరోనా కారణంగా ఇబ్బంది పడ్డాం. డిల్లీలో పెరుగుతున్న కాలుష్యం పై సైతం ఒక బాధ్యత గల ప్రతిపక్ష నాయకుడు గా పార్లమెంట్ లో మాట్లాడుతున్నాడు, అవసరమైన సూచన లు చేస్తున్నాడు. డిల్లీలో పెరుగుతున్న కాలుష్య నివారణకు రాహుల్ గాంధీ ఇస్తున్న సూచనలను ప్రధానమంత్రి వింటున్నాడు. కానీ అమలు చేయడం లేదు ప్రతిపక్ష నాయకుడిగా దేశ ప్రజల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ ఎప్పటికప్పుడు తన సలాహాలు, సూచనలు ఇస్తున్నారు. కానీ వాటిని అమలు చేయడంలో ప్రధాన మంత్రి మోడీ ఫెయిల్ అవుతున్నారు.



## ముత్యంపల్లి మహిళల్లో వెల్లివిరిసిన ఆనందం

### మహిళ భవనానికి శంకుస్థాపన

**నిజామాబాద్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం ముత్యంపల్లి గ్రామ మహిళల్లో ఆనందం వెల్లివిరిసింది. మహిళల సాధికారతకు మరో అడుగు ముందుకు పడింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మహిళా భవనానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శెట్టి సుప్రియ గంగాధర్ మాట్లాడుతూ.. మహిళల కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు ఈ భవనం వేదిక వారి సమస్యలకు పరిష్కార మార్గాలు కూడా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముత్యంపల్లి గ్రామ అభివృద్దే ధ్యేయంగా గ్రామంలోని ప్రతి సమస్యను తెలుసుకొని గ్రామ కార్యదర్శి గాయత్రి, కారోబార్ గంగాధర్ సహకారంతో ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తున్న గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌కు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గాయత్రి, కారోబార్ మొద్దు గంగాధర్, ఉప సర్పంచ్ పడాల శ్రీకాంత్, గ్రామ సదర్ రొడ్డ సంజయ్, శెట్టి గంగాధర్, అరికెల వినయ్, ముద్దాల మల్లయ్య, పడాల శ్రీనివాస్, తోట సాయవ్వ, తోట ప్రియాంక, తోట శారద, తోట లక్ష్మీ, బొంపెల్లి గోదావరి, రొడ్డ మమత, తోట హరీష్, అరికెల వినయ్, రొడ్డ ప్రసాద్, మునిగెల నరేష్ మహిళ మండలి లీడర్లు, గ్రామ పెద్ద మనుషులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**రాజోలి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :** పశువుల్లో సంభవించే గర్భకోశ వ్యాధులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని గద్వాల జిల్లా పశువైద్యాధికారి శివనంద స్వామి అన్నారు. రాజోలి మండల కేంద్రంలోని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యధికారి శివనంద స్వామి, ఏడీ రమేష్ మాట్లాడుతూ..పాడి రైతులు పశుగ్రాసాల పెంపకం, దూడల పెంపకం, లింగ నిర్ధారణ వీర్యం గురించి పాడి రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాడి గేదెలకు, పశువులకు, గొర్రెలకు, మేకలకు వచ్చే సీసనల్ వ్యాధులను అరికట్టేందుకు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ శిబిరంలో 112 పశువులకు, 68 మేకలకు గర్భకోశ వ్యాధి నివారణకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి, పశువైద్యధికారులు పుష్పలత, హరిప్రియ, స్వరూపరాణి, శ్రీశైలం, విలోఓ లతీఫ్, ఎల్ఎస్ఏ పృథ్వీ, పాలాగ్, కార్తీక్, రవి, కృష్ణ, గోపాలమిత్రలు, సురేష్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## దుంపాయికుంటలో పిచ్చి మొక్కల తొలగింపు



**అమరచింత (జనంసాక్షి) :** పట్టణ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ పశుసంవర్ధక మత్స్య క్రీడలు యువజన శాఖ మంత్రులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం, అదేవిధంగా రాష్ట్ర టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజు గౌడ్ సూచన మేరకు శుక్రవారం దుబ్బాయి కుంట ప్రభుత్వ స్థలంలో ముళ్ల కంపలు, పొదలు, పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రకాశం, సిపిఎం నాయకులు అజయ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు



## అప్రమత్తత, బాధ్యతతోనే నేరాలు తగ్గుతాయి

### సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన అవసరం : డీఎస్పీ మొగులయ్య

**అయిజ, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :** అయిజ పట్టణంలోని గాంధీచౌక్ సర్కిల్లో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని జోగులాంబ గద్వాల జిల్లా డీఎస్పీ మొగులయ్య శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరల గురించి, సమాజంలో ప్రతి మనిషి ఎలా ఉండాలి తదితర అంశాలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు, ఇలాంటి వాటిపై ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోవాలో ప్రజలకు సిఐ టాటా బాబు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల కు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ద్విచక్ర వాహనదారులందరు హెల్మెట్ తప్పకుండా ధరించాలని అన్నారు. డీఎస్పీ మొగులయ్యమాట్లాడుతూ, అపరిచితుల వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రజలందరూ బాధ్యతగా మెలగాలని అలాంటప్పుడు నేరాల సంఖ్య తగ్గుతుందని డిఎస్పి మొగులయ్య సూచించారు. ఆరైన్ అలైవ్, ప్రధాన ఉద్దేశం ప్రజల భద్రత లక్ష్యంగా, పోలీస్ వ్యవస్థ పనిచేస్తుందని, అందుకు ప్రజలంతా సహకరించి భద్రతపై అవగాహన కలిగి ఉండాలని డి.ఎస్.పి మొగులయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాలు చేపట్టి ప్రత్యేకంగా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గించ గలిగామని, డీఎస్పీ మొగు లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజ పట్టణ ఎస్సై శ్రీనివాసరావు, తదితర పోలీసులు పాల్గొన్నారు.

## ముస్లింలకు సోదరులకు ఇఫ్తార్ విందు



**అమరచింత (జనంసాక్షి) :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు శుక్రవారం రాత్రి ఆత్మకూరు పట్టణంలోని మదర్స మస్జిద్‌లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. మౌలానా జియా ఉర్ రహ్మాన్ ఆధ్వర్యంలో ప్రపంచశాంతి కోరుతూ ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. అనంతరం అన్నదానం ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు వేలాదిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ తహసిల్దార్ చాంద్ పాషా , మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా స్టార్ ఫ్రెండ్స్ నిర్వాహకులు ఇస్మాయిల్, ఫెరోజ్, రఫీ నవాజ్, సాదిక్, కరెంట్ ఇస్మాయిల్, మార్బుల్ సాధిక్, అజ్మాత్, ఖాదర్, షానవాజ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన పలువురు



**కోట్‌పల్లి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** నూతనంగా ఎన్నికైన వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి లను శుక్రవారం వికారాబాద్ మునిసిపల్ కార్యాలయంలో కోట్ పల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్ర రెడ్డి, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శశికాంత్, మండల్ పార్టీ సీనియర్ నాయకులు మాధవ్, రమేష్ రాథోడ్, మర్యాదపూర్వం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రమాదానికి గురైన నారాయణ స్కూల్ బస్సు

### విద్యార్థులకు స్వల్ప గాయాలు



**శంకర్ పల్లి,ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :** కొండకల్ మోకిలా నుంచి విద్యార్థులను ఎక్కించుకొని శంకరపల్లి వస్తున్న నారాయణ హై స్కూల్ బస్సు ప్రమాదానికి గురి అయింది. 16 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాలు ప్రకారంగా శంకర్ పల్లి లోని నారాయణ స్కూల్ కు చెందిన బస్సులో కొండకల్ మోకిలా తండాలకు చెందిన సుమారు 35 మంది విద్యార్థులు శుక్రవారం ఉదయం 8:15 నిమిషాలకు పాఠశాలకు వస్తుండగా బస్సు ప్రమాదానికి గురైంది. మోకిల దాటిన తర్వాత శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద రోడ్డుపై స్పీడ్ బ్రేకర్ ఉండటంతో ముందుగా వెళ్తున్న డీసీఎం వ్యాను వేగం తగ్గడంతో వెనుక నుంచి వేగంగా వస్తున్న స్కూలు బస్సు నియంత్రణ కోల్పోయి డీసీఎంను ఢీ కొట్టింది. బస్సు డ్రైవర్ అఖిల్ గౌడ్ సడన్ బ్రేక్ వేయడంతో అందులోని 16 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. భయాందోళనకు గురైన డ్రైవర్ అఖిల్ గౌడ్ ఘటనస్థలి నుంచి పారిపోయాడు. అయితే ప్రమాదం గురించి తెలుసుకున్న ప్రిన్సిపాల్ దివ్య వెంటనే మరో బస్సును సంఘటనస్థలి వద్దకు పంపారు పాఠశాల సిబ్బంది గాయపడ్డ విద్యార్థులను చికిత్స నిమిత్తం శంకర్పల్లిలోనే లలిత ఆసుపత్రికి తరలించారు. 16 మంది విద్యార్థులకు స్కానింగ్ తో పాటు ఎక్స్రేలు తీసి చికిత్స అందించారు. అందులో పది మంది విద్యార్థులకు వైద్యం అందించి వెంటనే ఇళ్లకు పంపారు ఆరుగురు విద్యార్థులకు మధ్యాహ్నము వరకు వైద్యులు చికిత్స అందించారు. డీసీఎం డ్రైవర్ మహేష్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మోకిలా ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. బస్సు డ్రైవర్ అఖిల్ గౌడ్ పోలీసుల అదుపులో ఉన్నాడు.





# రైతు చెమటకు విలువ లేదా?

### రెండు నెలలు గడిచినా డబ్బులు రాలే..

**మర్పల్లి ఫిబ్రవరి 27 (జనంసాక్షి)**

రైతులను ప్రైవేట్ వ్యాపారుల దోపిడీ నుండి కాపాడతామని ప్రభుత్వం ప్రకటించిన ధాన్య కొనుగోలు విధానం నేలమట్టమవుతోందని మండలంలోని రైతులు మండిపడుతున్నారు. గిట్టుబాటు ధర కల్పించి ఆర్థికంగా బలోపేతం చేస్తామని ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మర్పల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో 2025 డిసెంబర్ 12 తర్వాత మొక్కజొన్న ధాన్యం విక్రయించిన సుమారు 200 మందికి పైగా రైతులకు ఇప్పటికీ నగదు చెల్లింపులు జరగలేదు. దాదాపు రెండు నెలలు గడిచినా బ్యాంకు ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా జమ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచలింగాల గ్రామానికి చెందిన రైతు మల్లేష్ శుక్రవారం సహకార సంఘం కార్యాలయానికి వెళ్లి తన మొక్కజొన్న కొనుగోలు డబ్బులు ఎప్పుడు వస్తాయని అధికారులను ప్రశ్నించగా, "ప్రభుత్వం నుంచి విడుదలైన వెంటనే జమ అవుతాయి" అనే సర్వసాధారణ సమాధానమే వినిపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో 200 మందికి పైగా రైతుల ఖాతాల్లో చెల్లింపులు నిలిచిపోయాయని అధికారులు చెప్పినట్టు ఆయన తెలిపారు. పంట సాగు కోసం అప్పులు చేసి, ఎరువులు--విత్తనాలు కొనుగోలు చేసి, కూలీలకు చెల్లింపులు చేసి ఇప్పటికే అప్పుల్లో కూరుకుపోయామని రైతులు వాపోతున్నారు. రోజురోజుకు తీసుకున్న అప్పుపై వడ్డీ పెరుగుతోందని, ఇలా అయితే కుటుంబాలను ఎలా పోషించాలంటూ రైతు మల్లేష్ కన్నీటి పర్యంతమయ్యారు.






రైతు చెమటకు తగిన విలువ ఇవ్వాలని చెప్పే ప్రభుత్వం, ధాన్యం తీసుకున్న తర్వాత నెలల తరబడి చెల్లింపులు నిలిపివేయడం ఎంతవరకు సమంజసమని రైతులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే బకాయిలు విడుదల చేసి రైతుల ఖాతాల్లో నగదు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రైతుల కష్టాలను అర్థం చేసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని మండల రైతాంగం డిమాండ్ చేస్తోంది.